
కలం నిఘా
తెలుగు దినపత్రిక
WWW.KALAMNIGHA.COM
హైదరాబాద్ మంగళవారం 4 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 306 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ

ట్రస్ట్ తరపున నాలుగు అంబులెన్సుల అప్పగింత
సూద్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు



2



### సోనియాకు సభా హక్కుల
## ఉల్లంఘన నోటీసు!

రాష్ట్రపతి స్థాయి, గౌరవాన్ని కించపరిచే విధంగా సోనియా వ్యాఖ్యలు
భాజపా ఎంపీల సభా హక్కుల ఉల్లంఘన నోటీసు

2

### వర్గీకరణ రిజర్వేషన్లపై చర్చకు...
# నేడు అసెంబ్లీ సమావేశం

**వర్గీకరణ, రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి ఒకరోజు ప్రత్యేక సమావేశం : మంత్రి పొన్నం**

సమగ్ర ఇంటింటి కుల సర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం

నేటి ఉదయం కేబినేట్ భేటీలో బీసీ నివేదికకు ఆమోదం

క్యాబినెట్ సబ్ కమిటీతో ఏకసభ్య కమిషన్ న్యాయమూర్తి భేటీ

వర్గీకరణ నివేదికను అందజేసిన జస్టిస్ షమీమ్ అఖ్తర్

అసెంబ్లీకి కెసిఆర్ రావాలన్న మంత్రి పొన్నం





**హైదరాబాద్ ఫిబ్రవరి 3(నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏకసభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని ..మిగతా 2లో



### దేశవ్యాప్తంగా ఒకే
## టోల్ విధానం

పరిశీలనలో ఉందన్న మంత్రి నితిన్ గడ్కరీ
అమెరికాతో సమానంగా భారత్ రహదారులు
కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

2



### ఏఐ అంటేనే
## హైదరాబాద్

కృత్రిమ మేధలో రాణించేలా ఏఐ వర్సిటీ
ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

2



### త్వరలో దేశమంతటా
## వంద నమో రైళ్లు

రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట
తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు
కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల ..మిగతా 2లో

### వృద్ధుల సంరక్షణ చట్టం కింద
## భద్రత కల్పించండి

తన ఆస్తిలో ఎవరికీ హక్కు లేదని వాదించిన మోహన్ బాబు
కలెక్టర్ ఎదుటే తండ్రీ కొడుకుల పరస్పర దూషణలు
రంగారెడ్డి కలెక్టరేట్‌లో రెండు గంటల పాటు విచారణ

2

## ఉప ఎన్నికలకు సిద్ధం కండి

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు
సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పిలుపు
కేటీఆర్ పిటిషన్‌ను 10వ తేదీకి వాయిదా వేసిన సుప్రీం



2

### జగన్ పాలనలో...
## లక్షన్నర కోట్ల బిల్లుల పెండింగ్

ఏపీకి నిధులిచ్చి ఆదుకోవాలి
రంగాల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్
ఆర్థిక సంఘం చైర్మన్‌తో చంద్రబాబు భేటీ




**న్యూఢిల్లీ ఫిబ్రవరి 3(నిఘా న్యూస్):** ఆర్థికంగా గట్టెక్కించే చర్యలకు సహకరించాలని అరవింద్ పనగడియాను చంద్రబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ..మిగతా 2లో




### తెలంగాణలో కులగణన
## చేసి చూపాం

దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన అవసరం ఉంది
మోడీ మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్
నిరుద్యోగ సమస్యపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం అందని మోడీ
రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో రాహుల్
రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 3(నిఘా న్యూస్):** తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి. అంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన పూర్తి చేశాం. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ..మిగతా 2లో

### జాతుల మధ్య హింసను
## ప్రేరేపించిన ముఖ్యమంత్రి

జాతుల మధ్య వైరంతో రగిలి పోతున్న మణిపూర్
సీఎం ఆడియోను ఫోరెన్సిక్ విచారణకు పంపాలని ఆదేశించిన సుప్రీం
కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్టు సుప్రీంలో పిటిషన్



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్)** జాతుల మధ్య వైరంతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ రగిలిపోతోంది. హింసను ప్రేరేపించడం వెనక ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ హస్తం ఉందంటూ ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆడియోలు కూడా లీక్ అయ్యాయి. ఈ ఆడియో క్లిప్‌కు సంబంధించి ప్రభుత్వ ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ కు సంబంధించి ..మిగతా 2లో

### లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా...
## మత మార్పిడి నిరోధక చట్టం



నేడు అసెంబ్లీ ముందుకు రానున్న బిల్లు
మతం మారాలనుకునేవారు కలెక్టర్ ముందు ఒప్పుకోవాలి
బలవంతపు మతమార్పిడులకు జైలు శిక్ష
కఠిన చర్యలకు ఉపక్రమించిన బీజేపీ ప్రభుత్వం

2



### కుంభ మేళాలో
## జన జాతర

వసంత పంచమితో పోటెత్తిన భక్తజనం
భక్తుల తాకిడిపై సీఎం యోగి వేకువ జామునే సమీక్ష

**ప్రయాగ్‌రాజ్ ఫిబ్రవరి 3(నిఘా న్యూస్):** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో భక్తుల జాతర కొనసాగుతోంది. సోమవారం వసంత పంచమి సందర్భంగా అమృత స్నానాలకు భక్తులు క్యూ కట్టారు. సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీ సంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేసారు. వసంత పంచమి ని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేసారు. మౌనీ అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృత స్నానాలు ఆచరించారు. నాగ సాధువులు కూడా రానున్నారు. త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న ..మిగతా 2లో



## త్వరలో దేశమంతటా
# వంద నమో రైళ్లు

మొదటి పేజీ తరువాయి...

నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందని అన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే ల్కెన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ధి పొందనున్నారు' అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడిరచారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని, అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బ్జడెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

## సోనియాకు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు!

న్యూఢిల్లీ ఫిబ్రవరి 3(నిఘా న్యూస్): కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై భాజపా ఎంపీలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభోపన్యాసం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ అభ్యంతరకర పదాలు వాడారని ఆరోపించారు. సోనియా చేసిన వ్యాఖ్యలు రాష్ట్రపతి గౌరవానికి భంగం వాటిల్లేవేనని అందులో పేర్కొన్నారు. సోనియా గాంధీ వాడిన పదాలు రాష్ట్రపతి స్థాయి, గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయి. అటువంటి వ్యాఖ్యలు పార్లమెంటు సమావేశాల పవిత్రతను దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాం అని భాజపా ఎంపీలు పేర్కొన్నారు. ఈ అంశానికి ఉన్న తీవ్రత దృష్ట్యా, వీటిని పరిగణనలోకి తీసుకొని సోనియా గాంధీపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం పూర్తయిన అనంతరం సోనియా గాంధీ మీడియాతో మాట్లాడారు. ప్రసంగం చివరకు వచ్చేసరికి రాష్ట్రపతి బాగా అలసి పోయారని, ఆమె మాట్లాడలేక పోయారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను భాజపా తప్పుబట్టింది. ఈ క్రమంలోనే సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చింది.

## ఉప ఎన్నికలకు సిద్ధం కండి

హైదరాబాద్ ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడిరది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖల్కెన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడిరచింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడిరచింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు.

## లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా...
## మత మార్పిడి నిరోధక చట్టం

రాజస్థాన్ ఫిబ్రవరి 3(నిఘా న్యూస్): బలవంతపు మత మార్పిడులను నిరోధించేందుకు రాజస్థాన్‌లోని భజన్ లాల్ శర్మ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. అందుకోసం బడ్జెట్ సమావేశాల వేదికగా రాజస్థాన్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ బిల్లు 2024 (రాజస్థాన్ ప్రోహిబిషన్ ఆఫ్ అన్ లాఫుల్ కన్వర్షన్ ఆఫ్ రిలిజియన్ బిల్లు 2025)ను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. ఈ బిల్లుపై అసెంబ్లీలో చర్చించి ఆమోద ముద్ర వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే గతేడాది అంటే 2024, నవంబర్‌లో ఈ బిల్లు ముసాయిదాను భజన్ లాల్ శర్మ నేతృత్వంలోని కేబినెట్ ఆమోదించింది. మత మార్పిడి చేసుకోవాలని నిర్ణయించుకొన్న వారు. దాదాపు రెండు నెలల ముందు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ క్రమంలో తాము మత మార్పిడి చేసుకోవాలని తమ సొంతంగా నిర్ణయం తీసుకున్నామని జిల్లా ఉన్నతాధికారి ముందు ఒప్పుకోవాల్సి ఉంది. ఇందులో ఎవరి బలవంతం కానీ, ప్రోద్భలం కానీ లేదని తెలిపాలి. అనంతరం మత మార్పిడికి అనుమతి లభిస్తోంది. అయితే రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులు చోటు చేసుకొంటున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో వాటిని నిరోధించేందుకు రాజస్థాన్‌లోని బీజేపీ ప్రభుత్వం ఈ తరహా చర్యలకు చేపట్టనుంది. ఓ వేళ షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన వారితోపాటు మహిళలు, మైనర్లను బలవంతంగా మత మార్పిడులకు పాల్పడితే రెండు నుంచి 10 ఏళ్ల జ్కెలు శిక్షతోపాటు రూ. 25 వేల వరకు జరిమానా సైతం విధించే విధంగా ఈ బిల్లును రూపొందించారు. ఈ బిల్లు ఆమోదం పొందితే, బలవంతపు మతమార్పిడులకు అడ్డుపడే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ఓ చర్చ అయితే రాష్ట్రంలో జోరందుకుంది. ఇక ఈ మత మార్పిడి నిరోధక బిల్లుపై రాజస్థాన మంత్రి కె.కె.బిష్ణోయ్ మాట్లాడుతూ లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా ఈ బిల్లును ప్రవేశపెడుతున్నా మన్నారు. తద్వారా అమాయక బాలికలను ప్రలోభపెట్టడాన్ని ఆపవచ్చని ఆయన పేర్కొన్నారు. గతేడాది రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక ప్రకటన చేశారు. రాజస్థాన్ ప్రభుత్వం అక్రమ మతమార్పిడికి అడ్డుకట్ట వేసేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# వర్గీకరణ రిజర్వేషన్లపై చర్చకు నేడు అసెంబ్లీ సమావేశం

మొదటి పేజీ తరువాయి...

సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ సోమవారం సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో చ్కెర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కుల సర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి



తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రోగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకు పోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్దేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. రిపోర్టుపై కేబినెట్ లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడుతామని ఆయన తెలిపారు.

# దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 3(నిఘా న్యూస్): ఒకే రకమైన టోల్ విధానం అమల్లోకి తసీఉకుని వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులందరికి ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇది చెక్ పెట్టనుందని తెలిపారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడిరచారు. రోడ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం, అధిక టోల్ ఛార్జీలు విధిస్తుండడంపై వాహనదారుల్లో అసంతృప్తి గురించి ప్రస్తావించిన సందర్భంలో ఏకరీతిన టోల్ విధానం గురించి గడ్కరీ మాట్లాడారు. అయితే, దీనికి సంబంధించిన అదనపు వివరాలేవీ పంచుకోలేదు. ప్రస్తుతం మన రోడ్లు అమెరికా రహదారులతో సమానంగా ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత గ్లోబల్ నావిగేషన్ శాటిల్కెట్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే టోల్ విధానాన్ని అమలుచేస్తామని చెప్పారు. సోషల్‌మీడియాలో రోడ్లపై వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తామని, సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని గడ్కరీ హెచ్చరించారు. ప్రస్తుతం జాతీయ రహదారులపై 60 శాతం ట్రాఫిక్‌కు కార్లే కారణమని పేర్కొన్నారు. కానీ, వాటిద్వారా వస్తున్న ఆదాయం 20-26 శాతం మాత్రమే ఉంటోందని చెప్పారు. దీనికితోడు గత పదేళ్లలో కొత్తగా టోల్ ప్లాజాలు పెరగడంతో పాటు, ఛార్జీలు పెరగడం కూడా ప్రజల్లో



అసంతృప్తికి కారణమని వివరించారు. 2023-24లో టోల్ రూపంలో రూ.64,809.86 కోట్లు వసూల్కెందని కేంద్రమంత్రి తెలిపారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం 35 శాతం మేర పెరిగిందని చెప్పారు. 2020-21లో సగటున రోజుకు 37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది ఈ రికార్డును అధిగమిస్తామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఏడు వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు.

# ఎఐ అంటేనే హైదరాబాద్

హైదరాబాద్ ఫిబ్రవరి 3(నిఘా న్యూస్) తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్దిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించ బోతున్నట్లు వెల్లడిరచారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ, హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ, భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన న్కెపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చని శ్రీధర్‌బాబు తెలిపారు.

# జగన్ పాలనలో...
# లక్షన్నర కోట్ల బిల్లుల పెండింగ్

మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఏపీ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలను పనగడియా దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో రంగాల వారీగా జరిగిన నష్టంపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ఆయన వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీకి తక్కువ జీడీపీ ఉంది. ఐదేళ్ల దుష్పరిపాలనతో రాష్ట్రం చాలా నష్టపోయింది. ఏపీ ఆర్థిక స్థితి దారుణంగా ఉందని అప్పులు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నీతిఆయోగ్ చెప్పింది. గత ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.లక్షన్నర కోట్లకు పైగా బిల్లులు పెండిరగ్‌లో పెట్టారు. 2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు. దీని కారణంగా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా పెండిరగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు. పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సీఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే, అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు. దేశంలో ఆర్థిక వ్యవస్థలను బలోపేతం దిశగా తీసుకువెళ్లడంలో చంద్రబాబు తీసుకున్న చర్యల గురించి అరవింద్ పనగడియా ప్రస్తావించారు. ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏడు రాష్ట్రాలు పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారని, తెలంగాణ మాత్రమే అందుకు భిన్నంగా ఉందని ఇరువురి మధ్య చర్చించారు. తెలంగాణ కూడా ఎక్కువగా హైదరాబాద్ ఆధారంగానే అభివృద్ధి పథంలో ఉందని, గతంలో చేపట్టిన చర్యలు హైదరాబాద్‌ను ప్రపంచానికి అనుసంధానం చేశాయని పనగడియా పేర్కొన్నారు. బిల్ గేట్స్ హైదరాబాద్ రావడం, దాని కొనసాగింపుగా చాలా ప్రపంచ సంస్థలు ఎలా హైదరాబాద్‌కు అనుసంధానం అయ్యాయన్న విషయాను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్థిక వ్యవహారాల్లో గుజరాత్, మహారాష్ట్ర మోడల్స్‌తో పాటు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగంలో హైదరాబాద్ మోడల్ ఎలా విజయవంతం అయిందో ఇరువురి మధ్య చర్చ జరిగింది. వీటితో పాటు 2014-19 మధ్య స్వచ్ఛ భారత్, డిజిటల్ కరెన్సీ వంటి విషయాల్లో చంద్రబాబు ఇచ్చిన నివేదికలు, ప్రస్తుతం వాటి ఫలితాలను చర్చ సందర్భంగా అరవింద్ పనగడియా ప్రస్తావించారు.

# తెలంగాణలో కులగణన చేసి చూపాం

మొదటి పేజీ తరువాయి...

పేర్కొన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయినప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించ లేదన్నారు. ఉత్పత్తి రంగంలో చ్కెనా మనకంటే పదేళ్లు ముందుందని, భారత్ పూర్తిగా వెనకబడి పోయిందంటూ పేర్కొన్నారు. తయారీ రంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గోల్‌మాల్ జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశారు రాహుల్‌గాంధీ. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయన్నారు. ఎన్నికలకు ముందు ఐదు నెలల్లో 70 లక్షల ఓటర్లను చేర్చారని, దీనిపై ఈసీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఐదు నెలల్లో కొత్తగా 70 లక్షల ఓటర్లు చేర్చారని, షిర్డీలో ఒకే భవనంలో ఏడు వేల ఓటర్లను చూపించారంటూ రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు పెరిగారని, ఈసీ ఓటర్ల డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఇకపోతే ప్రధాని నరేంద్రమోడీకి, అమెరికా ప్రెసిడెంట్‌గా డొనాల్డ్ ట్రంప్ స్వీకారోత్సవానికి ఆహ్వానంపై ఆయన ఆరోపణలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మారింది. రాహుల్ వ్యాఖ్యల్ని అధికార పక్షం తీవ్రంగా ఖండిరచింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలోని బిజెపి ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. దేశ విదేశాంగ విధానానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రకటనలు చేయవద్దని అన్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆహ్వానం పొందడానికి విదేశాంగ మంత్రి ఎస్ జ్కె శంకర్‌ని అమెరికాకు పంపాల్సిన అవసరం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎగతాళి చేస్తూ, ఆర్థిక విధానాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. మేము అమెరికాతో మాట్లాడినప్పుడు మా ప్రధానమంత్రి ఆహ్వానం కోసం విదేశాంగ మంత్రిని మూడు-నాలుగు సార్లు పంపాము ఎందుకంటే మాకు పొడక్షన్ సిస్టమ్ ఉండి, మనం ఈ సాంకేతిక పరిజ్ఞానాలపై పని చేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు ఇక్కడికి వచ్చి ప్రధానమంత్రిని ఆహ్వానిస్తారు' అని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు అంత తీవ్రమైన, ఆధారాలు లేని ప్రకటనలు చేయవద్దు. ఇది రెండు దేశాల సంబంధాలకు సంబంధించిన విషయం. ఆయన దగ్గర ఆధారాలు ఉంటే, విదేశాంగ మంత్రి ఏ ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లారో చెప్పాలని సవాల్ చేశారు. రాహుల్ గాంధీ చ్కెనా అంశాన్ని లేవనెత్తుతూ, లడఖ్‌లో చ్కెనా స్కెన్యం చొరబాటు గురించి ప్రధాని చేసిన వాదనలకి విరుద్ధంగా భారత స్కెన్యం వాదలు ఉన్నాయనడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మాట్లాడే మాటలకు ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

## చంద్రబాబుతో సోనూసూద్ భేటీ

అమరావతి ఫిబ్రవరి 3(నిఘా న్యూస్) సీఎం చంద్రబాబును నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం 4 అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ ల్కెఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏపీ నా రెండో ఇల్లు లాంటిది. ఇక్కడి ప్రజలు నన్ను ఉన్నతస్థాయిలో నిలబెట్టారు. నా భార్య ఏపీకి చెందిన మహిళే. ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటా. ప్రతి ఒక్కరూ గొప్పవారు అయ్యాక సమాజానికి సేవ చేయాలి. కొవిడ్ సమయం నుంచీ నేను చంద్రబాబుతో టచ్‌లో ఉన్నానని అన్నారు. మొదటిసారిగా ఏపీకే అంబులెన్స్‌లు ఇచ్చా. నా ఫౌండేషన్ ప్రతి సామాన్యుడి కోసం పని చేస్తోంది. నేనూ సామాన్యుడిగానే ఉండాలని అనుకుంటా.సీఎం చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇది చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ. తెలుగులో సినిమాలు చేయలేక పోవడానికి, సినిమా నిర్మాణంలో బిజీగా ఉండడమే కారణం. ఈ సినిమాకు సిరీస్ కూడా ప్లాన్ చేస్తున్నానని చెప్పారు.

## వృద్ధుల సంరక్షణ చట్టం కింద భద్రత కల్పించండి

హైదరాబాద్ ఫిబ్రవరి 3(నిఘా న్యూస్): మెజిస్ట్రేట్ ఎదుట మంచు మనోజ్, మంచు మోహన్ బాబు పరస్పరం దూషణలకు దిగారు. మంచు మోహన్ బాబు ఫిర్యాదుతో ఇద్దరిని జిల్లా కలెక్టర్ విచారణకు పిలిచారు. ఆ క్రమంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు వీరిద్దరు హాజరయ్యారు. దీంతో వారిద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. జిల్లా కలెక్టర్ వారిద్దరిని రెండు గంటల పాటు విచారించారు. అయితే వచ్చే వారం మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని వారిద్దరిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరోవైపు తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ చట్టం కింద తనకు భద్రత కల్పించాలంటూ జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే తన ఆస్తులను సైతం కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆస్తి అంతా తాను కష్టపడి సంపాదించిందని జిల్లా కలెక్టర్‌కు మోహన్ బాబు వివరించారు. అలాంటి ఈ ఆస్తిలో ఎవరి హక్కు లేదని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే తనకు సంబంధించిన ఆస్తిలో మంచు మనోజ్ ఉన్నారని, అతడిని అందులోనుంచి ఖాళీ చేయించాలని కోరారు. తల్లిదండ్రులు, వృద్ధులు, సంరక్షణ, పోషణ చట్టం కింద తనకు రక్షణ కల్పించాలంటూ కొద్దిరోజుల క్రితం తన ప్రతినిధితో మోహన్‌బాబు లేఖ పంపించారు. బాలాపూర్ మండలం జల్‌పల్లి గ్రామంలో తానుంటున్న ఇంట్లోకి మనోజ్ అక్రమంగా ప్రవేశించారని, ఆస్తులు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారని అందులో పేర్కొన్నారు. మోహన్‌బాబు వేసిన పిటిషన్‌పై రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎదుట ఇటీవల మంచు మనోజ్ హాజరై వివరణ ఇచ్చారు. తాజాగా ఇవాళ మోహన్‌బాబు, మనోజ్ ఇద్దరూ కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఎదుట హాజరై ఆస్తి తగాదాలకు సంబంధించిన వివరాలు అందజేశారు. దాదాపు రెండు గంటల పాటు జిల్లా మేజిస్ట్రేట్ ఇద్దరినీ విచారించారు. తన ఆస్తులను మనోజ్ అక్రమంగా ఆక్రమించారని మోహన్‌బాబు ఫిర్యాదు చేశారు. నా స్వార్జిత ఆస్తిపై ఎవరికీ హక్కు లేదు. మనోజ్ నా ఆస్తులు నాకు అప్పగించాలి అని మోహన్‌బాబు స్పష్టం చేశారు. వచ్చే వారం మరోసారి హాజరు కావాలని మేజిస్ట్రేట్ ఆదేశించారు. విచారణ ముగిసిన తర్వాత మోహన్ బాబు, మనోజ్ మీడియాతో మాట్లాడకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## కుంభ మేళాలో జన జాతర


మొదటి పేజీ తరువాయి...

కుంభమేళా ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 144ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. జనవరి 29న మౌనీ అమావాస్యను పురస్కరించుకుని కుంభమేళాకు భక్తులు పోటెత్తిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. మరోవైపు, సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖల్కెంది.

## జాతుల మధ్య హింసను
## ప్రేరేపించిన ముఖ్యమంత్రి

మొదటి పేజీ తరువాయి...

కొన్ని ఆడియోలు లీక్ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో హింసను ప్రేరేపించారని ఆరోపిస్తూ కుకీ ఆర్గన్కెజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్టు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది. ఆడియో క్లిప్‌లను దేశంలోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్ అయిన 'ట్రూత్ ల్యాబ్స్' పరిశీలించిందని పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. అందులోని వాయిస్, సీఎం గొంతుతో 93 శాతం మ్యాచ్ అయినట్లు తేల్చింద న్నారు. వాదనలు విన్న అనంతరం, ఈ ఆడియోలకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ సీఎఫ్ఎస్ఎల్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. కాగా జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నర కాలంగా మణిపూర్ అట్టుడుకుతోంది. హింస కారణంగా ఇప్పటివరకు 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ హింసను నిలువరించేందుకు ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే హింసను ప్రేరేపించారంటూ సీఎం బీరేన్‌సింగ్‌పై ఆరోపణలు గుప్పుమన్నాయి.




అంబర్ పేటలోని చిన్నారెడ్డి నగర్ ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో బాలరాజ్, జయ దంపతుల కూతురు శ్రావణి వివాహం రాకేష్ కుమార్ తో జరిగింది. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు నూతన జంటను ఆశీర్వదించారు.

*–అంబర్ పేట, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):*

## రథ సప్తమి సందర్భంగా..

### నేడు సామూహిక సూర్య నమస్కారాలు

### టీటీడీ జిల్లా కార్యనిర్వాహకులు డా.మల్లు వేంకటరెడ్డి





**కర్నూలు, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు శివారులోని క్రెడో పాఠశాల నందు మంగళవారం ఉదయం సామూహిక సూర్య నమస్కార కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, పాఠశాల యాజమాన్యం టి.శ్రావ్యలక్ష్మీ, ఎస్.బి.కార్తిక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య నమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యంతోపాటు విద్యార్థులలో జ్ఞాపకశక్తి, దేహ పటుత్వం కలుగుతుందని ఈ కార్యక్రమాలు తితిదే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, నిర్మల, హసీనా, సాయిశ్రీ, శశికళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి డిపో మేనేజర్ గా చంద్రయ్య



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి ఇన్చార్జి డిపో మేనేజర్ గా ముని చంద్రయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి డిపో సిబ్బంది, యూనియన్ నాయకులు, ట్రాఫిక్ సూపర్వైజర్లు, గ్యారేజీ సూపర్వైజర్లు,ఆఫీస్ సిబ్బంది డిపో మేనేజర్ ని ఘనంగా సన్మానించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ అందరూ ఆర్టీసీ సంస్థ కోసం కలిసికట్టుగా పనిచేసి డిపోని లాభాల బాటలో తీసుకు రాగలరని ప్రయాణికులకు భక్తులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**అంబర్ పేట, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** అంబర్ పేట మహంకాళి దేవాలయంలో వసంత పంచమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా అమ్మవారు మహా సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి చెప్పన్ భోగ్ (56 రకాల మిఠాయిలు) అలంకరణ నైవేద్యం సమర్పించారు. వేడుకల సందర్భంగా దేవాలయంలో చండి హోమం, సామూహిక అక్షరాభ్యాసాలు కార్యక్రమాలు జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి, డిపి రెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దహనం

### ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు ఆకారపు అరుణ్






**ఉప్పల్, జనవరి 3 (నిఘా న్యూస్):** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష కు నిరసనగా ఉప్పల్ ఇంచార్జి పరమేష్ రెడ్డ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ల పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డులో ఆదివారం రాత్రి ధర్నా, ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకారపు అరుణ కుమార్ మాట్లాడుతూ మోదీ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ తెలంగాణ ప్రజలను కష్టాలపాలు చేస్తున్నారని, ఈ విధమైన రాజకీయాలు కొనసాగితే యువజన కాంగ్రెస్ తరపున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి, మోదీ కక్షపూరిత రాజకీయాలను ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్షకు నిరసనగా ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ యువజన కాంగ్రెస్ నాయకులు సచిన్,బజార్ నవీన్,తోట శంకర్,వాసు,అరుణ్, రాజేష్,అఖిల్, షకీల్, చరణ్, సాకేత్, శివ,శైఎద్,రేవంత్,సైద్ నయీమ్, షకీల్, చింటూ, బన్నీ, నాని, చోట, సుమిత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత విజ్ఞాన వంతులుగా ఎదగాలి

### పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** యువత గ్రామములో సంపూర్ణ అక్షరాస్యులుగా ఎదగాలని సరస్వతి దేవిని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ప్రార్థించారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ గ్రామంలో కొలువుదీరిన శ్రీ గాయత్రి దేవి ఆలయంలో గత మూడు రోజులుగా 19వ వార్షికోత్సవం ఉత్సవాల్లో భాగంగా సోమవారము చివరి రోజు కావడంతో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు వసంత పంచమి కావడంతో శ్రీ గాయత్రీ మాత సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారని ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి యువత సంపూర్ణ అక్షరాస్యులుగా ఎదగాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన వివరించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయన ప్రార్థించి నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరుగుతున్న 19వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగిందని ఆయన అన్నారు ప్రతిరోజు జరుగుతున్న పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు అవుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పుడు కార్యక్రమంలో మొదటి రోజు అమ్మవారికి కుంకుమార్చన రెండో రోజు వివిధ రకాల పూలతో లక్ష కూలర్చిన మూడవరోజు వివిధ ఫలాలతో లక్ష పలార్చన చేశారని చెప్పారు.



చివరి రోజు వసంత పంచమి కావడంతో 9 మంది విద్యార్థులకు అక్షరభ్యాసం చేయించామని ఆయన తెలిపారు. చదువుల తల్లి విద్యార్థులను చల్లగా చూసి వారిని విజ్ఞానవంతులుగా చేయాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంకుమార్చన దాత బిక్షపతి గుప్తా, లక్షపూల దాత సిద్ధ రాములు గుప్తా, లక్ష ఫలార్చన దాత కొంత రాంరెడ్డి లు అమ్మవారికి పూజా సామాగ్రిని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన దాతలను సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్లు ఏలేటి తత్వానంద ఋషి నరసింహారావు, ఘట్కేసర్ రైతు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, నల్లవెల్లి మురళి, శ్రీధర్ గౌడ్, సంతోష్ నాయక్, లక్ష్మణ్ యాదవ్, ఆలయ పూజారులు రామ్మూర్తి పంతులు, వేణు పంతులు, కార్తీక్ పంతులు, సాయి పంతులు, కౌశిక్ పంతులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణపై కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో ఒకటి నుండి 19 సంవత్సరాలు వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా జిల్లాలోని వివిధ శాఖల అధికారులందరూ చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని 1,57,650 మంది పిల్లలందరికీ ఆల్బెండజోళ్ళు మాత్రలు వేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రమే రెండు చెంచాల మధ్య పొడి చేసి శుభ్రమైన నీటితో కలిపి త్రాగించాలని చెప్పారు. రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు మాత్రలు రెండు చెంచాలు మధ్య తాగించాలని తెలిపారు. మూడు నుండి 19 సంవత్సరాల వారికి మాత్రను చప్పరించి నమిలి మింగాలని తెలిపారు. ఈ మాత్రల వల్ల ఎలాంటి దుష్ప్రభావం జరగదని పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత శుభ్రంగా చేతులు కడుక్కోవాలని గోళ్లను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ డాక్టర్ జై చంద్రమోహన్ డాక్టర్ రాఘవేందర్ మల్లికార్జున్ ఐఎంఏ ప్రెసిడెంట్ గోవిందరాజు, అంజయ్య, జయ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలో భాగంగా సమస్యల పరిష్కారానికి కృషి

### ప్రజావాణిలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సి ఐ, ఎస్ ఐ లకు సూచించారు. రెండు ఫిర్యాదులు ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి కాగా, 03 భూ-తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు రావడం జరిగింది. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# అంగన్వాడీ కేంద్రంలో.. మరుగుదొడ్లు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయండి

- తాసిల్దార్ ఎంపీడీవో, సిడిపిఓ లకు వినతి పత్రం అందజేత
- మాజీ ఉప సర్పంచ్ దబ్బ శ్రీను



**డోర్నకల్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అంగనవాడి కేంద్రంలో బాలింతలు చిన్నారులకు చేయూతను అందిస్తున్న అంగన్వాడి కేంద్రానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందించినట్లు గ్రామ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ దబ్బ శ్రీను అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని తాసిల్దార్ ఎంపీడీవో, సిడిపిఓ లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ మండలంలోని బూర్గుపాడు గ్రామంలో గత 10 సంవత్సరాల క్రితం నిర్మించిన అంగన్వాడి భవనానికి ప్రహరీ గోడ మరుగుదొడ్లు, విద్యుత్ కనెక్షన్ లేదని ప్రభుత్వ అధికారులను కోరుతున్నానని పారి గోడ లేకపోవడంతో పాములు తేళ్లు కేంద్రం లోపలికి వస్తున్నాయని చిన్నపిల్లలు ఉండడంతో తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారని వెంటనే ప్రహరీ నిర్మించాలని, గ్రామ సెంటర్ లో అంగన్వాడి భవనం ఉండటం వలన మరుగుదొడ్లు లేక బాలింతలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ దబ్బా శ్రీను కోరారు. వారి వెంట గ్రామ యువజన నాయకుడు సోనుబోయిన నరసింహారావు పాల్గొన్నారు.


# ఉప్పల్ కబ్రస్థాన్ లో మౌలిక సదుపాయాలు

### చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత



**చిలుకానగర్, జనవరి 3 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్ ఉప్పల్ చౌరస్తాలోని ఉప్పల్ ముస్లిం మైనారిటీ కబ్రస్తాన్ లో వసతుల కోసం ఉప్పల్ మైనార్టీ కబ్రిస్తాన్ కమిటీ సభ్యులు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతకు విజ్ఞప్తి చేయడం జరిగింది. కార్పొరేటర్ గీతా, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సోమవారం ఉప్పల్ మైనారిటీ కబ్రస్తాన్ కమిటీ సభ్యులతో కలిసి సందర్శించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీత అధికారులతో మాట్లాడుతూ ఖబరస్థాన్ లో రెండు అప్రోచ్ సిసి రోడ్లు లకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని, కబ్రిస్తాన్ చుట్టూ సుమారు 25 ఎలక్ట్రికల్ పోల్స్ వాటికి లైట్స్ కు నూతన ప్రతిపాదనలు, కబ్రస్తాన్లో ఒక పక్కన షెడ్డు ఏర్పాటుకు, కబ్రస్తాన్ మధ్యలో మినీ హైమాస్ట్ లైట్స్ కు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి.ఈ.వెన్నెల గౌడ్, ఏఈ. వినీత్ రావు, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు అబ్బు భాయ్, ఉప్పల్ కబ్రస్తాన్ కమిటీ సభ్యులు ఇర్షాద్ ఖాన్, షైక్ మక్బూల్, సయ్యద్ మొహసీన్, ఎండీ.జావిద్, ఎండీ.అయాజ్ ఖాన్,ఎండీ.ఇబ్రహీం, ఎండీ.నజం, అజీమ్, మహమ్మద్ అల్తాఫ్, షేక్ నూర్, అమీర్ బిన్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా నాగరాజు బాధ్యతలు



**ఉప్పల్, జనవరి 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా జి. నాగరాజు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన జి లక్ష్మీ మాధవి సైబర్ క్రైమ్ కు బదిలీ అయ్యారు. సైబర్ క్రైమ్స్ లో పనిచేస్తున్న జి. నాగరాజు బదిలీపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా వచ్చారు. బదిలీ అయిన సీఐ లక్ష్మీ మాధవికి సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికి, నూతన సీఐ నాగరాజును ఘనంగా స్వాగతించారు.నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నాగరాజు మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉప్పల్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అవసరమైన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ నియంత్రణకు తనవంతు కృషి చేస్తానన్నారు. పదవి బాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్ నాగరాజు ఏసీపీ ఎంవి శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు.

## రేపు సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలు




**కర్నూల్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కర్నూల్ డి.ఎస్.ఏ అవుట్డోర్ స్టేడియం బాస్కెట్ బాల్ క్రీడా మైదానం నందు కర్నూలు జిల్లా సబ్ జూనియర్ (యు–16) బాల బాలిక విభాగంలో ?బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలు ఉదయం 10 గంటలకు జరుగుతాయని కర్నూలు జిల్లా బాస్కెట్ బాల్ సంఘం ప్రతినిధి దాదాభాష తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు కాకినాడ జిల్లాలోని పిఠాపురంలో ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సెలక్షన్స్ కి వచ్చే వారికి తెలియజేయడం ఏమనగా వయస్సు అర్హత 1–1–2009 తర్వాత పుట్టిన బాల బాలికలై ఉండవలెను తెలిపారు. సెలక్షన్స్ కి వచ్చే క్రీడాకారులు తమ ఆధార్, బర్త్ సర్టిఫికెట్ ఒరిజినల్ తీసుకొని రావాల్సిందిగా తెలియజేశారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన నంబర్ 9985161007.

## మహంకాళి అమ్మవారికి బంగారు ఆభరణాల సమర్పణ




**అంబర్ పేట, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** అంబర్ పేట మహంకాళి దేవాలయంలో సోమవారం నిర్వహించిన వసంత పంచమి వేడుకల సందర్భంగా పోలు గోపాల్ రావు కుటుంబ సభ్యులు అమ్మవారికి బంగారు అభరణాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి బంగారు కిరీటం, కర్ణభరణం, ముక్కుపుడక, కంకణాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలు గోపాల్ రావు కుటుంబ సభ్యులచే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో మహంకాళి దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు పోలు కవిత – వెంకటరమణా గౌడ్,పోలు అరుంధతి– బాలకృష్ణ గౌడ్, పోలు నీరజ– రవి కిరణ్ గౌడ్, కందునూరి ప్రదీప– మురళీధర్ గౌడ్, కుంచ నివేదిత– సురేష్ గౌడ్, పోలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జ్యువలరీ షాపును ప్రారంభించిన సినీ తార మెహ్రీన్ పీర్జాదా




**ఉప్పల్, జనవరి 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ – వరంగల్ జాతీయ రహదారి మెయిన్ రోడ్డులో సిఎంఆర్ షాపింగ్ మాల్ కు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటరమణ జ్యువెలర్స్ ను ప్రముఖ సినీ తార మెహరీన్ పిర్జాద సోమవారం ప్రారంభించారు. దశాబ్దాల కాలంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకించి జంట నగరాలలో జ్యువలరీ వ్యాపారంలో నాణ్యత తగ్గింపు ధరలతో బంగారు ఆభరణాలు అందిస్తున్న అగ్రగాను సంస్థగా పేరుగాంచిన శ్రీ వెంకటరమణ జూలర్స్ ను ఉప్పల్లో ప్రముఖ సినితార మెహరీన్ పీర్జాదా చేతుల మీదుగా ప్రారంభించబడినది. జంట నగరాలలో ఇప్పటికి 14 బ్రాంచ్‌లు ఉండగా వైభవంగా ఉప్పల్లో షాపును ప్రారంభించడం జరిగిందని నిర్వాహకులు సతీష్, మనీష్ ఆర్య తెలిపారు.

### యువజన క్రీడోత్సవాలలో డిగ్రీ విద్యార్థిని ప్రతిభ



**ఉప్పల్, జనవరి 3 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి ఉప్పల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ కి చెందిన బిఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని కుమారి పి.ప్రనూష వంద మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించారు. మేడ్చల్ జిల్లా యువజనాధికారి ఐజయ్య, సిఐ ఎలక్షన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, క్రీడా సమన్వయ కర్త డా.జి.తిరుపతయ్య, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ విశ్వనాథ్ తదితర అధ్యాపక సిబ్బంది విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.



హైదరాబాద్ సెంట్రల్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన లంకాల దీపక్ రెడ్డిని సన్మానించిన బీజేవైఎం సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.యశ్వంత్ తదితరులు.

*-అంబర్ పేట్, ఫిబ్రవరి 3 (నిఘాన్యూస్):*

## బహిరంగ ప్రదేశాలలో మద్యంపానం నిషేధం: సీఐ గోపి



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలో గంగా సదన్ వసతి గృహాలు పక్కన ఖాళీ స్థలంలో మద్యం సేవించడం నిషేధం అనే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. గోపి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాలతో శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి సూచనలతో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించటం నేరం అని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## అభివృద్ధికి ఊతం ఇచ్చే బడ్జెట్: ఓర్వలేక కాంగ్రెస్ ధర్నాలు

### మున్సిపల్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్



**మేడ్చల్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** వికసిత భారత్ లక్ష్యంగా ప్రవేశపెట్టిన బిల్లును చూసి ఓర్వలేకే కాంగ్రెస్ పార్టీ అక్కసు కక్కుతుంది అని బీజేపీ గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ అన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బిల్లు మధ్యతరగతి కుటుంబాలకు భారి ఊరట కలిగించింది. అదేవిధంగా వేతనజీవులకు వార్షిక ఆదాయం 12 లక్షల వరకు ఉన్న కూడా పన్ను కట్టకుండా ఉరట కల్పిస్తే, రైతన్నలకు కిసాన్ క్రెడిట్ కార్డు గతంలో 3లక్షల పరిమితిని 5 లక్షల వరకు పెంచిని ఘనత మోడీ ప్రభుత్వానిదని అయన అన్నారు. 2027 కల్లా ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థ అవతరించే విధంగా బడ్జెట్ ఉందని అయన అన్నారు. ముందు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తా అన్న ఆరు గ్యారంటీల సంగతి చూడాలని ఎద్దేవా చేసారు.


## కందులు 66,494 వేల క్వింటాళ్లు కొనుగోలు

### మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్



**తాండూరు, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** గత నెల జనవరి 31 తేదీ నాటికి కందులు 66, 494 వేల క్వింటాళ్ల కొనుగోలు చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎ.శ్రీనివాస్ వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కంది పంట ఆశాజనకంగా ఉందని, ఈ సీజన్ ముగిసే వరకు ఇంకా కందులు మార్కెట్ కు వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ వెంకట్ గౌడ్ కు సన్మానం



**తూప్రాన్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లిలో మాజీ కౌన్సిలర్ బొంది అరుణ్ వెంకట్ గౌడ్ ఘన సన్మానం చేసిన అంబేద్కర్ సంఘం యువకులు.. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించడం జరిగింది. గడిచిన ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో చేసినటువంటి అభివృద్ధి పనులపై, కరోనా మహమ్మారి విజ్రుంభించిన సమయంలో కౌన్సిలర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవి ఉన్న లేకున్నా గత 15 సంవత్సరాలుగా పడాలపల్లి గ్రామాన్ని తన సొంత గ్రామముగా భావించి అభివృద్ధి చేపట్టడం జరిగిందని కితాభిచారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఒక్కొక్కరిగా మాట్లాడుతూ ప్రశంసల వర్షం కురిపించారు. అనంతరం అంబేద్కర్ సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం యువకులు గ్రామ ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన నేతలు



**ఇల్లందు, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలంలో బోజ్జాయిగూడెం ఎస్ ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో యలమద్ది రవి మేనకోడలు వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన. మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ మడత వెంకట్ గౌడ్. వారితో పాటు ఏక్త హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతీ పోరుకు సిద్ధం కండి

- సమగ్ర సర్వేతో బీసీలకు సంపూర్ణ న్యాయం
- మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ కే ఎల్ ఆర్



**మహేశ్వరం, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపు నిచ్చారు. మహేశ్వరం, కందుకూర్ మండలాల్లో పంచాయతీ ఎన్నికలే జరుగుతాయని క్లారిటీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించాలని ఈనెల 15లోగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తే, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలుగా పోటీ చేసేందుకు హస్తం పార్టీ నేతలు సిద్ధం కావాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ, రూ.500 గ్యాస్ సిలెండర్లు, ఆరోగ్యశ్రీ సహా ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డుల అమలుపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు, పదవులు ఇస్తామని, కొత్తవారిని గౌరవిస్తామన్నారు కిచ్చెన్న. పాత పద్ధతిలో ఎన్నికలు జరిగితే, పోటీ చేసే నాయకులు రిజర్వేషన్ల ప్రకారం సిద్ధం కావాలని లక్ష్మారెడ్డి అన్నారు. ప్రస్తుతానికి నియోజకవర్గ మహేశ్వరం, కందుకూర్ మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికలే జరుగుతాయని, దీనిపై ముఖ్యమంత్రితో మాట్లాడినట్లు కేఎల్ఆర్ తెలిపారు. కొంతమంది పార్టీ నాయకులు మున్సిపాలిటీలుగా మార్చాలని వినతులు ఇచ్చారని, అయితే ప్రస్తుతం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున్న గ్రామ పంచాయతీ ఎన్నికలే జరుగుతాయని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ నందిగామ నరసింహ, మైనార్టీ ఛైర్మన్ యూసుఫ్ ఖాద్రీ, శివగంగా టెంపుల్ ఛైర్మన్ ఆలే కుమార్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్ గౌడ్, రవికుమార్, భాస్కర్, ఫజిల్ ఖాద్రీ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన భవనం ప్రారంభం





హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**జగ్గంపేట, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడానికి అనువుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన అన్నదాన భవనం నిర్మించారు. ఈ అన్నదాన భవనాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సోమవారం ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నవీన్ కు తీర్థప్రసాదాలు, శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బూ సాల కొండబాబు మాట్లాడుతూ రాజపూడి శివాలయానికి ప్రతి సోమవారం అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారని వారికి అన్న ప్రసాదం అందిస్తున్నామని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన అన్నదాన భవనం నిర్మించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ప్రారంభించేందుకు ఏర్పాటు చేశామని, ఎమ్మెల్యే తిరుపతి వెళ్ళడంతో నవీన్ ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, రాజపుడి సర్పంచ్ బూసాల విష్ణు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, బుపాలపట్నం ప్రసాద్, దేవస్థానం వైస్ చైర్మన్ పట్నాల బాల అచ్యుత రాయుడు, దేవస్థానం కమిటీ సభ్యులు కందుల శ్రీనివాసరావు, అడ్లబోయిన అప్పలరాజు నక్క వెంకటేశులు, బొడ్డు నాగేశ్వరరావు, బత్తుల కాటమస్వామి, పటని రాంబాబు, గజ్జల శ్రీనివాసరావు, గొర్రిపాటి భాను చందు (కార్తీక్) గ్రామ టిడిపి అధ్యక్షులు గనిశెట్టి సన్యాసిరావు, బత్తుల వెంకన్న, ముమ్మన దుర్గ, రాజపూడి హై స్కూల్ చైర్మన్ పెదగాడ శ్రీను, భక్తులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో ఎడ్యుకేషన్ హబ్

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు ఎకరాల భూమి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం



**ఉప్పల్, జనవరి 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉప్పల్ భగాయత్ లో 5 ఎకరాల భూమిని కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. భూమి కేటాయింపుల ప్రక్రియను వేగవంతం చేసి కళాశాల భవనాల నిర్మాణానికి కూడా కావాల్సిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. డిగ్రీ కళాశాలకు ఉప్పల్ ఖాల్సా లో సర్వే నెంబర్ 581/1 లో రెండు ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇటీవల అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సర్వే నెంబర్ లో గల భూమి వివాదాస్పదంగా ఉంది. ఇప్పటికే కోర్టు కేసులు కూడా ఈ భూమిపై ఉన్నాయి. ఇదే కాకుండా డిగ్రీ కళాశాలకు కేవలం రెండు ఎకరాల భూమిని మాత్రమే కేటాయిస్తే భవిష్యత్తులోనూ విద్యాసంస్థల ఏర్పాటుకు భూమి లభ్యత కష్టంగా మారే అవకాశం ఉంటుంది. ఇదే కాకుండా క్లియర్ టైటిల్ లేని భూమిలో విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయి. డిగ్రీ కళాశాల తో పాటు ఇంటర్, ఇతర ఒకేషనల్, ఇతర కళాశాలలు, వాటి ల్యాబ్ లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇదే కాకుండా ఉప్పల్ లో ఎడ్యుకేషన్ హబ్ గా భవిష్యత్తులో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఇదే అంశాలను ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించడంతో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఉప్పల్ భగాయత్ లో ఐదు ఎకరాల భూమిని తక్షణమే కేటాయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఇదే విషయమై ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను కలిసి కళాశాలకు సంబంధిత భూమి కేటాయింపుపై చర్చించారు. త్వరలోనే భూమి కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన తుది ఆదేశాలను అధికారులు జారీ చేయనున్నారు.

## స్మార్ట్ సిటిలో.. నడిరోడ్లపై ప్రత్యక్షం అవుతున్న మొక్కలు



**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కరీంనగర్ స్మార్ట్ సిటీలో విలీనమై ఇన్ని సంవత్సరాలు అవుతున్న కరీంనగర్ రోడ్లు ఇలా గుంతలతో చానా చోట్ల ప్రత్యక్షమవుతున్నాయి. కరీంనగర్ వరంగల్ రహదారిని కలుపుతూ నిర్మించిన తీగల వంతెనకు నగరం నుండి వెళ్లే రహదారిలో ఒకటైన హౌసింగ్ బోర్డ్ కాలనీ రోడ్డు చర్చనీయాంశంగా మారింది స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపము నుండి తీగల వంతెన కు వెళ్లే మార్గంలో నడిరోడ్డుకు ఓ గుంత పడింది దీంతో స్థానికులు ఆ గుంతలో ఓ మొక్కను నాటి రక్షణగా ఎయిర్ కూలర్ ఫ్రేమ్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతం మీదగా వాహనాల రాకపోకలు ఇటీవల కాలంలో పెరిగిపోవడంతో వాహనాలు ఆ గుంతలో పడకుండా ఉండేందుకు ఓ మొక్కను నాటినట్టుగా తెలుస్తుంది అయితే అక్కడ ఆ మొక్క ఉన్న విషయాన్ని గమనించాలన్న ఉద్దేశంతో ప్రత్యక్షంగా ఫ్రేమ్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది కొన్ని నెలల క్రితం ఏర్పాటుచేసిన ఈ మొక్కపై అందరి దృష్టి పడుతున్న అధికారుల చూపు పడడం లేదా అన్నట్టుగా ఈ మొక్క మారిపోయింది అధికారుల వాహనాల రాకపోకలు ఈ రోడ్డుపై నుండి వెళ్తున్న కానీ ఆ గుంతకి మరమ్మత్తులు చేసే విషయంలో మున్సిపల్ అధికారులు ముందుకు రాకపోవడంపై విస్మయం వ్యక్తం చేస్తుంది. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారో లేదో వేచి చూడాలి మరి.

## కమాన్ ఫార్మసిని ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత



**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కరీంనగర్ పట్టణం లోని కమాన్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసినటువంటి కమాన్ ఫార్మసీని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ షాపు కమాన్ ఫార్మసి నిర్వహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫార్మసి రంగంలో రాణించాలని ఈ ఫార్మసి ద్వారా ప్రజలకు సేవ చెయ్యాలని వారు ఆకాంక్షించారు. కరోనా సమయంలో నిత్యం భయపడకుండా ప్రజలకు సేవ చేసిన ఫీల్డ్ మెడికల్ ఫీల్డ్ ప్రజలకు తమ హెల్త్ పట్ల అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు మందులను అందిస్తున్నది. మెడికల్ ఫీల్డ్ అని ఇది పవిత్రమైన రంగం అని వారు తెలిపారు. ప్రజలు ఇప్పటికీ ఏ ఆరోగ్య సమస్య వచ్చిన హాస్పిటల్ కంటే ముందుగా మెడికల్ షాపులకు వద్దకు వెళ్లి మాకు ఇలా ఆరోగ్య సమస్య ఉందని ముందుగా వెళ్ళేది మెడికల్ షాపులకే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, శాసనమండలి మాజీ సభ్యులు నారదసు లక్ష్మణరావు చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్, సుడా మాజీ చైర్మన్ జీవి రామకృష్ణారావు, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, తాటి ప్రభావతి, షర్ఫోద్దీన్ నాయకులు గుంజ పడుగు హరిప్రసాద్, గొట్టం మహేష్, పొన్నం అనిల్ గౌడ్, మైఖేల్ శ్రీనివాస్, దండబోయిన రాము, మడిపల్లి వినీత్, పూసల రణదీర్, రమేష్ గౌడ్, అవుదుర్తి విజయకుమార్, బలసురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల ప్రవేశాల దరఖాస్తుల గడువు పెంపు



**తాండూరు, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్ర సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు ప్రభుత్వం గడువు పెంచిందని ఫిబ్రవరి 6వ తేదీ వరకు నాలుగవ తరగతి చదువుతున్న బాల బాలికలు వంద రూపాయలు రుసుముతో ఆన్ లైన్ పద్ధతిన దరఖాస్తులు చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులతో కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు.

## అంగన్వాడీ కేంద్రంలో సరస్వతీ పూజ

### సంఘ సేవకుడు కుతాడి నరసింహులు



**తూప్రాన్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామంలో అంగన్వాడి చిన్నారులకు పలకలు వాటర్ బాటిల్లను పంపిణీ చేసిన కుతాడి నరసింహులు. చదువుల తల్లి సరస్వతీ దేవి ప్రత్యేక పూజలు నిర్వహించినారు అనంతరం అంగన్వాడి చిన్నారుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామ ప్రజల మన్నులను పొందుతున్నారు. ఇందులో అంగన్వాడి టీచర్లు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సందీప్



**తాండూరు, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు ఏవైనా ఉంటే డివిజన్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సందీప్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సూచనల ప్రకారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీలక్ష్మి, డి ఎల్ పి ఓ కార్యాలయం జూనియర్ సహాయకులు వెంకటయ్య, ఆర్ అండ్ బి కార్యాలయ జూనియర్ సహాయకులు జ్యోతి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## పక్షపాతం లేకుండా శ్రీనిధి రుణాలు మంజూరు చేయాలి



**తూప్రాన్, ఫిబ్రవరి 3 నిఘా న్యూస్):** తూప్రాన్ మండలంలోని దాతర్ పల్లి గ్రామంలో శ్రీనిధి శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరితో పక్షపాతం చూపిస్తూ శ్రీనిధి రుణాలను వారికి అనుకూల వ్యక్తులకు మంజూరు చేయడం జరుగుతుందని సాంఘిక సభ్యుడు కొలిచలమే లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ గ్రూపులో మేకల దుర్గా సభ్యత్వం ఉన్న నా భార్యకు శ్రీనిధి రుణం మంజూరు చేయడం లేదని పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని వారు తెలిపారు. గతంలో శ్రీనిధి అధికారులను రుణాలు మంజూరు చేయాలని కోరిన మాపైన పక్షపాతం చూపిస్తూ రుణాలు మంజూరు చేయకపోగా, బేఖాతరు చేస్తున్నారని ఎంత మొరపెట్టుకున్నా, నా భార్యకు రుణాలు మంజూరు చేయడం లేదని ఇకనైనా ఉన్నత అధికారులు కల్పించుకొని న్యాయం చేయాలని కొలిచెలిమే లక్ష్మణ్ కోరారు.

## బిజీబి ఆధ్వర్యంలో శ్రీవారికి స్వరార్చన

### ఆకట్టుకున్న విద్యార్థుల సంగీత పారాయణం



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** ఆదిదేవుడైనా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో బిజీబి లెర్నింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శ్రీవారికి స్వరార్చన కార్యక్రమం నిర్వహించారు. హిల్స్ కంట్రీలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు సంగీత, నృత్య, పారాయణ, భక్తి సముపాసనలతో జరిగిన స్వరార్చన ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాజేంద్ర పల్నాటి, గోపి కొమ్మాలపాటి, గీతారెడ్డి, నిరంజన్ బాబు, గోపాలకృష్ణ దొడ్డ చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజీబీ లర్నింగ్ సెంటర్ పౌండర్ దొడ్డ హిమ బిందు ఉడతానేని, శిరీష టీచర్స్ సుధా కురవడ, నిఖిత, సుజిత, అశ్విని, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**వలిగొండ, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వసతి గృహంలో కోతుల బెడదతో ఇబ్బంది ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. అనంతరం వండిన అన్నంను పరిశీలించారు. వంట చేసే సమయంలో వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు సరిపడా పప్పు ఇవ్వడం లేదని సంబంధిత టీచర్ పై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం ఇవ్వనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు.

## డా.హరికుమార్ కు ఫిజిక్స్ లో ఉత్తమ పరిశోధన అవార్డు



**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** డాక్టర్ నామ హరికుమార్ పరిశోధనను గుర్తించి భౌతిక శాస్త్ర సంక్షేమ సంఘం( పిటిడబ్ల్యూఏ) వారు 2024 సంవత్సరమునకు గాను ఉత్తమ పరిశోధన అవార్డు ప్రకటించింది. ఈ అవార్డు ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగంలో ప్రశంసా పత్రంతో పాటు మెమొంటోని బహూకరించింది. 2024 సంవత్సరంలో హరికుమార్ 12 వ్యాసాలు రాసి వాటిని స్కోపస్ సైన్స్ ఇండెక్స్ పత్రికలలో ప్రచురించారు. హరి కుమార్ ప్రస్తుతం సెయింట్ మేరీస్ విద్యా సంస్థ హైదరాబాద్ ఇంజనీరింగ్ కళాశాలలో విభాగ అధిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫిజిక్స్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ అవార్డు ప్రకటించినందుకు కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్యం తోటి అధ్యాపకులు, సహచరులు హరికుమార్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ పరిశోధనపై ఉత్సాహం ఉన్నవారికి, భౌతిక శాస్త్రంపై మక్కువ ఉన్నవారికి నా వంతు సహకారం చేస్తానని అన్నారు. ఉత్తమ పరిశోధన అవార్డు తీసుకున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

## జన్ సేవా సంఘ్ మేడ్చల్ నూతన కార్యవర్గం

### జాతీయ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** జన్ సేవా సంఘ్ మేడ్చల్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జనసేన సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జన్ సేవా సంఘ్ శ్రీకాంత్ పాండే అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మేడ్చల్ ఉపాధ్యక్షుడిగా సంతోష్ పాండే, కో-ఆర్డినేటర్లుగా కపిరాజ్ సింగ్‌ను, సుజీత్ సింగ్ లను నియమించినట్లు తెలిపారు. కేంద్ర కమిటీ అధ్యక్షుడు ఆర్.పి.సింగ్, స్టీరింగ్ కమిటీ కన్వీనర్ మదన్ లాల్ రావల్, మేడ్చల్ జోన్ జోనల్ ప్రెసిడెంట్ లక్ష్మీ చౌబే, సీనియర్ సభ్యుడు శ్రీకాంత్ పాండే పర్యవేక్షణలో కమిటీలో మార్పులు చేస్తూ సభ్యత్వ పునరుద్ధరణ, సభ్యత్వాన్ని పెంచడంపై సభ్యులందరితో చర్చ జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆర్.పి.సింగ్, మదన్ లాల్ రావల్, సికందర్ సింగ్, అల్లావుద్దీన్, దినేష్ రజక్, అశోక్ ప్రసాద్, భోలా సింగ్, ఆర్.కె.సింగ్, విక్కీ రాజ్, అమిత్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## మల్లీడి నరసయ్య మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ నాయకులు, కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామ చెందిన మల్లీడి వెంకన్న తండ్రి మద్దులపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మల్లీడి అరుణ మామ, నరసయ్య సోమవారం మృతి చెందారు.నరసయ్య మృతి చెందారని తెలుసుకున్న ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మల్లీడి వెంకన్నకు ఫోన్ లో పరామర్శించి,వారి తండ్రి మృతిపట్ల సంతాపం తెలిపారు. నరసయ్యకు బీఆర్ఎస్ నివాళి మల్లీడి నరసయ్య పార్థివ దేహాన్ని బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు,ఖమ్మం రూరల్ మాజీ జడ్పీటీసీ వరప్రసాద్ ముదిగొండ మాజీ ఎంపీపీ హరిప్రసాద్,మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, వాకదాని కోటేశ్వరరావు తదితర బిఆర్ఎస్ నాయకులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

# తెలంగాణకు అన్యాయం పై నోరు మెదపని బిజెపి ఎంపీలు

## ఇల్లందులో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిరసన





**ఇల్లందు, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన2025-26 బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరగడంతో. సోమవారం ఇల్లందు పట్టణ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ కార్యాలయం నుండి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులతో కలసి ర్యాలీగా వెళ్లి జీకే కాలనీ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మెమోరండం అందించిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం నుంచి 26 వేల కోట్లు పన్నులు కడుతున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కపట ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. పదేళ్లు బిఆర్ఎస్ పాలనలో మోదీతో చెట్టపట్టా లేసుకొని తిరిగిన తెలంగాణకు నేడు నిధులు కేటాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందన్నారు. బిజెపి ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రం ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే తెలంగాణకు తెడ్డు చూపించిందని విమర్శించారు. ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్న తెలంగాణకు నిధులు తీసుకరాకపోవడం పై ఎంపీలు సిగ్గు పడాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రైతులు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ఢిల్లీని ముట్టడించిన రైతులను ట్రాక్టర్లతో తొక్కించిన ఘనత బిజెపిదే అన్నారు. కార్మిక హక్కులను కాలరాసి నల్ల చట్టాలను తీసుకో వచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసిందని ఆరోపించారు. తెలంగాణకు పెద్ద ఎత్తున అన్యాయం జరుగుతుంటే ఎంపీలు నిద్రపోతున్నారా అంటూ మండిపడ్డారు. నిర్మల సీతారామన్ ఆర్థిక శాఖ మంత్రి అయినప్పటి నుంచి తెలంగాణపై వివక్ష చూపుతూ అన్యాయం చేస్తున్నారని అన్నారు. మా నిధులు మా హక్కుల కోసం పార్లమెంటును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మడుగు సాంబమూర్తి ఐఎన్టీయూసీ నాయకులు నవీన్ బోళ్ల సూర్యం మండల రాము సురేందర్ డానియల్ జాఫర్ పులి సైదులు మహిళా నాయకురాలు కల్తి పద్మ. పాయం స్వాతి ఎదలపెల్లి అనసూర్య ఎట్టి హరికృష్ణ ఈసం బాలకృష్ణ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వసంత పంచమి మహోత్సవ వేడుకలు

## శ్రీమహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు



**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** వసంత పంచమి సందర్భంగా కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి, చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయంలోని శ్రీ మహాసరస్వతి అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. అక్షర స్వీకార, పుస్తక పూజల కోసం చిన్నారులు, విద్యార్థులు భారీగా తరలివచ్చారు. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో సోమవారం వసంత పంచమి మహోత్సవ పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 4 గంటలకు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్లకు అభిషేకం, ఉదయం 7 గంటలకు శ్రీ మహా సరస్వతి దేవి పూజ, అభిషేకం, కుంకుమార్చన, ఉదయం 8 గంటలకు విద్యార్థుల సామూహిక పుస్తక



పూజలు, చిన్నారుల అక్షర స్వీకారము కార్యక్రమాలను కన్నుల పండుగ చేపట్టారు. చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి, చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగు బంగారంగా మారిన శ్రీ మహా సరస్వతి అమ్మవారితో పాటు శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాదుర్గ అమ్మవార్లు దేవాలయంలో కొలువుతీరి ఉండడంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టారు.



అంబర్ పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ ఐస్ ఫ్యాక్టరీ గల్లీలలో సోమవారం కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బస్తి ప్రజలతో కలిసి కలుషిత మంచినీటి సమస్యను పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులను కార్పొరేటర్ పిలిపించి సమస్య పునారావృతం కాకుండా నూతన మంచినీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్మెన్ రాజేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ మాలిక్, మోహన్, శ్రీనివాస్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):*

## ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలపై సమీక్ష



**నారాయణపేట, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ కాల్ లో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ భవనం వైద్య కళాశాల టీచింగ్ హాస్పిటల్ ప్రొక్యూర్మెంట్ ఎక్విప్మెంట్ ఫర్నిచర్ తదితర పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాంకిషన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఆరోగ్య కేంద్రం అవినీతిపై విచారణ



**ఉప్పల్, జనవరి 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న అక్రమాలు, ప్రాథమిక కేంద్రానికి వచ్చే రోగులపై దురుసుగా వ్యవహరిస్తున్న సిబ్బంది, ఫార్మసిస్ట్, సక్రమంగా మందుల పంపిణీ చేయక పోవడంపై ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి జిల్లా వైద్యశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు జిల్లా డిప్యూటీ వైద్యశాఖ అధికారిని డాక్టర్ సత్యవతి, డి.ఐ.ఓ.సరస్వతి, జిల్లా ఫార్మసిస్ట్ ఎం.శ్రీనివాస్ ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉదయం విచారణకు వచ్చి ఆయా సంఘటనలపై ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సౌసల్య రాణి సమక్షంలో విచారణ జరిపారు. ఈ సందర్భంగా విచారణ నిమిత్తమై వచ్చిన అధికారులు మాట్లాడుతూ విచారణ జరిపిన విషయాలను జిల్లా వైద్యశాఖ అధికారి రఘునాథ్ స్వామికి అందజేస్తామని చెప్పారు. విచారణకు వచ్చిన అధికారులకు ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న సంఘటనలపై వినస్ పత్రం అందజేశారు. సిబ్బంది వ్యవహారి శైలి మందుల పంపిణీ సక్రమంగా జరగాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, రామకృష్ణ, అమరేశ్వరి సుశీల,విజయ, విజయ్ కుమార్, దర్మేందర్, బాబు, రాజు గారు, మురళి, భాను, భాస్కర్ సురేష్, పాషా, బాలమణి, భాగ్యలక్ష్మి, సంధ్య, సంపూర్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## త్రాగు నీటిని వదులాలని జలమండలి అధికారులకు వినతి పత్రం



**నాగారం, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీలో గల 20 వార్డులలో 7,8,9 వార్డులలో నీటి సరఫరా నుండి నీటిని సరఫరా చేయాలని జలమండలి అధికారులకు ప్రజావాణిలో వినతి పత్రంఅందజేత. ఈ సందర్భంగా ముఖ్యమైనపైన తెలిపిన వార్డులలో పెద్ద కాలనీ అయిన జి హెచ్ యం సి నీ అనుకోని ఉన్న ఎస్వి నగర్ కాలనీ, పరిసర అనుబంధ కాలనీల ప్రజల మంచి నీటి కష్టాలను తొలగించడంలో భాగంగా ఆనాటి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టహ్మకంగా మిషన్ భగీరథ ప్రాజెక్ట్ లో భాగంగా స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి చామకుర మల్లారెడ్డి సహాయ సహకారాలతో నాగారం మున్సిపాలిటీ 8వ వార్డు ఎస్వి నగర్ రోడ్ నెంబర్ - 4 లో నూతనంగా నిర్మించిన ఓ హెచ్ ఎస్ ఆర్, 7,50,000 లీటర్ల కెపాసిటీ గల ట్యాంక్ ను తక్షణమే ప్రారంభించి పైన పేర్కొన్న కాలనీలలో రోజు విడిచి రోజు నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జల మండలి అధికారులు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక 9వ వార్డు మాజీ కాన్సిలర్ కోమిరెల్లి అనిత రెడ్డి ఆధ్వర్యంలో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జలమండలి జెనరల్ మేనేజర్ డివిజన్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తక్షణమే ఒక వారం రోజులలో ఈ ట్యాంక్ నుండి నీటి సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వి నగర్ కాలనీ అధ్యక్షులు ఎన్నిలా ప్రభాకర్ రెడ్డి, కోమిరెల్లి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైపర్ టెన్షన్ (రక్తపోటుతో) ఇన్ ప్రెగ్నెన్సీతో అప్రమత్తం

## ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.ఆఫీషా జబీన్



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** ప్రతి గర్భిణీ స్త్రీలో 140/ 90కి మించి అధికంగా రక్తప్రసరణ ఉంటే అధిక రక్త పోటుగా పరిగణించడం జరుగుతుందని, అధిక రక్తపోటును వైద్య పరిభాషలో హైపర్ టెన్షన్ అంటారని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ ఆఫీషా జబీన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా ఆధ్వర్యంలో తనతో పాటు ప్రసూతి వైద్య విభాగపు అధికారిణి డాక్టర్ సూగతి ఆసుపత్రికి సందర్శించిన గర్భిణి స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, సుఖ ప్రసవాలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. సాధారణ ప్రసవాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. గర్భాధారణ రక్తపోటు రావడానికి కారణాలు తెలిపారు. (హైపర్ టెన్షన్ ఇన్ ప్రెగ్నెన్సీ) ఊబకాయం, తక్కువ వయసులో గర్భం దాల్చడం, అధిక వయసులో గర్భం దాల్చడం, గర్భంలో కవల పిల్లలు ఉండడం, వంశపారంపర్యం, మధుమేహ వ్యాధితో ఉండడం, మొదటిసారి గర్భం దాల్చినప్పుడు రక్తపోటు కలిగి ఉంటే రెండవసారి గర్భం దాల్చినపుడు సైతం గర్భాధారణ రక్తపోటు రావడానికి ఒక కారణమవుతుందని తెలిపారు. మూత్రపిండాలకు అనారోగ్య సమస్యలు ఉన్నప్పుడు, తదితర కారణాలు తెలిపారు. లక్షణాలు గర్భిణీ స్త్రీలకు కాళ్ల వాపులు రావడం, వాపులు తగ్గకపోవడం, శరీరం మొత్తం వాపుగా ఉండడం, నిరంతరం తలనొప్పిగా ఉండడం, వాంతులు రావడం, వికారంగా ఉండడం, కళ్ళకు చీకటిగా అనిపించడం, తదితర లక్షణాలు తెలిపారు. పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించి, డాక్టర్ల సూచనలు ప్రకారం రక్తపోటు పరీక్షలు చేయించుకుని, తగిన వైద్య సేవలు పొంది గర్భిణీ స్త్రీలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. రక్తపోటును నిర్లక్ష్యం చేస్తే మాత్రం కిడ్నీ, లివర్, ఫిట్స్ (పురిటి వాతం) మెదడులో నరాలు చిట్లడం, గుండెపై రక్తపోటు ప్రభావం చూపడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని స్పష్టంగా వివరించారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలలో భాగంగా మహిళలు గర్భం దాల్చిన మూడు నెలల్లోనే యుట్రిన్ డాప్లర్ స్కానింగ్ సేవలు వినియోగించుకోవాలన్నారు. మహిళలు గర్భందాల్చాక ముందే రక్త పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమని సూచించారు. మహిళలు ముందస్తుగా రక్త పరీక్షలు చేయించుకోవడం శ్రేయస్కరమని అన్నారు. రక్తపోటు అని నిర్ధారణ అయితే రక్తపోటును అదుపులో ఉంచుకోవాలని హితవు పలికారు. బరువు పెరగకుండా చూసుకోవాలన్నారు. కాళ్ళ వాపు విషయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. సాధారణ వ్యాయామం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఆరోగ్య నియమావళి పాటించి, గర్భిణీ స్త్రీలు అందరూ ఆరోగ్యంగా ఉండి పండంటి నవజాత శిశువుకు జన్మిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మృతుడి కుటుంబానికి చేయూత



**ముస్తాబాద్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బిట్ల సంతోష్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఉండడానికి ఇల్లు లేకపోవడంతో మృతదేహంతో అంబులెన్స్ లో రాత్రంతా భార్యా పిల్లలు ఉండడం,అద్దె ఇంటి దగ్గర దహన సంస్కారాలకు ఇంటి యజమాని ఒప్పుకోకబీ పోవడంతో ఆ కుటుంబానికి దయనీయమైన పరిస్థితి ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆ నిరుపేద దీనస్థితి గురించి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మానవతా దృక్పథంతో చాలామంది దాతలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తూ అండగా నిలిచారు. జిల్లా కలెక్టర్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి, మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి సహకారంతో గూడులేని ఆ కుటుంబానికి స్థానిక ఎమ్మార్వో ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ కేటాయించారు. అలాగే తమ వంతు సహాయంగా సర్వర్ పాషా ఏద్దండి నరసింహారెడ్డి. బండారి రమేష్, కొండాపూర్ రాజు సేట్, శ్రీనివాస ఇండస్ట్రీస్ కుంభాల యాదగిరి రెడ్డి, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి దీటి ఎల్లం లు కలిసి సంతోష్ కుటుంబానికి 10వేల 5 వందలు రూపాయలను అందజేసి అండగా నిలిచారు. దాతల సహకారం మరువలేనిది. సంతోష్ కుటుంబ పరిస్థితిపై మానవతా దృక్పథంతో చాలామంది దాతలు ఆర్థిక సహాయం అందిస్తూ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన దాతలకు, అధికారులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ గడప ప్రతిష్ట



**మనోహరాబాద్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కళాకల్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ గడప ప్రతిష్టాపనకు బిజెపి ముఖ్య నాయకులు మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ వీరితోపాటు కొట్టాల యాదగిరి ముదిరాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బిజెపి నాయకులను కాళ్ళకల్ మాజీ సర్పంచ్, బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, వీరిని శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

# రైతులను నిండా ముంచుతున్న సిండికేట్

- జెండా పాటను అడ్డుకున్న సి.పి.ఐ, రైతు సంఘం
- సిపిఐ నిరసనలతో మిర్చి రైతులకు పెరిగిన ధర
- రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం: ఎంసి చైర్మన్

**ఖమ్మం, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** ఖమ్మం మార్కెట్లో ధర రాకుండా మిర్చి రైతులను సిండికేట్ వ్యవహారం రైతులను దెబ్బతీస్తున్నదని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి మిర్చిరైతులకు ధర రాకుండా నియంత్రిస్తున్నారని ఆయన తెలిపారు. పరిస్థితిలో మార్పు రాకుంటే ఖమ్మం మిర్చియార్డ్ లో లావా దేవీలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. భారత కమ్యూనిస్టుపార్టీ (సి.పి.ఐ) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో జరిగిన మిర్చి జెండాపాటను అడ్డుకున్నారు. వ్యాపారులు సిండికేట్ గా మారి మిర్చిరైతులకు గిట్టుబాటు ధరలేకుండా అడ్డుకుంటున్నారని రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఆందోళనతో దిగివచ్చిన మార్కెట్ కమీషనర్ తిరిగి జెండాపాటను నిర్వహించారు. మొదట రూ.13 వేలుగా నిర్ణయం జరిగిన జెండాపాట, సి.పి.ఐ, రైతు సంఘం ఆందోళన తరువాత మరల జెండాపాట నిర్వహించగా రూ.14,200లుగా నిర్ణయించారు. కేవలం వ్యాపారులు సిండికేట్ కారణంగానే మిర్చిధర తగ్గుతుందని దీనితో మరోసారి రుజువైంది. రైతు సంఘం, సి.పి.ఐ ఆందోళనతో వ్యాపార లావాదేవీలు రెండు గంటలపాటు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఈ ఏడాది మిర్చిపంటకు పెట్టుబడి గణనీయంగా పెరిగిందని, అదే సమయంలో దిగుబడి తగ్గిందని తెలిపారు. వ్యాపారులు మార్కెట్ ఉద్యోగులు కలిసి రైతులను దోపిడీ చేస్తున్నారని ధర తగ్గేందుకు సిండికేటే కారణమన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకుండా వ్యాపారులు అడ్డుకుంటుంటే దానిని అడ్డుకోవలసిన ఉద్యోగులు యధాశక్తి సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర కుండా అడ్డుపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్లలో గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టడంలో వైఫల్యం చెందుతుందన్నారు. మొదట వెయ్యి తగ్గిన పాట తర్వాత ఎందుకు పెరిగిందని, వ్యాపారులు కొద్దిమాత్రమే హాజరవుతున్నారని, ఈ సిండికేట్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే మార్కెట్ను అడ్డుకుంటామని, కార్యకలాపాలను అడ్డుకుంటామని హేమంతరావు హెచ్చరించారు. గిట్టుబాటు లభించేలా చర్యలు రైతులకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని



ఎ.ఎం.సి. చైర్మన్ యరగర్ల హనుమంతరావు తెలిపారు. ఆందోళన చేస్తున్న సిపిఐ, రైతు సంఘం నాయకులతో తన చాంబర్లో చర్చలు జరిపారు. మిర్చి ధర తగ్గడానికి కారణాలను సి.పి.ఐ, రైతు సంఘం నేతలు చైర్మెన్ కు వివరించారు. ఈ సందర్భంగా రైతులు గోనెసంచి ధర బయట మార్కెట్లో రూ.50 ఉండగా వ్యాపారులు రైతులకు రూ. 25 మాత్రమే చెల్లిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు నష్టం జరుగకుండా వ్యాపారలావాదేవీలు జరిగేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. చర్చల అనంతరం హన్మంతరావు మాట్లాడుతూ అతి కొద్దిరోజులలో రైతు సంఘం నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, సి.పి.ఐ రాష్ట్ర సమితి



సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, మిడికంటి వెంకటరెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామ కృష్ణ, పగడాల మల్లేష్, సి.పి.ఐ రైతు సంఘాల నాయకులు పుచ్చకాయల సుధాకర్, యడ్లపల్లి శంకరయ్య, ఇటికాల రామకృష్ణ, బాగం ప్రసాద్, కూచిపుడి రవి, నూనెశశిధర్, రాసాల మోహన్ రావు, అబ్బూరి మహేష్, ఎం.శ్రావన్, బానోత్ రవికుమార్, పోటు పూర్ణచంద్రరావు, మార్గం శ్రీను, లక్కలకృష్ణ, నంబూరి శంకర్ రావు, వెన్నం భాస్కర్ రావు, మామిళ్ళ సుదర్శన్, భూక్యా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకమైనది

### ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు



**ఇల్లందు, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల. పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు. అర్వపల్లి రాధాకృష్ణ సోమవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు, వారి కార్యవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పత్రికా రంగంలో పాత్రికేయులు అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలియజేయడంలో పాత్రికేయులు పాత్ర కీలకం కావాలన్నారు. పత్రికా విలేకరుల అభివృద్ధికి ఆర్యవైశ్య మహాసభ అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ కు, వారి కార్యవర్గానికి ఆర్యవైశ్య మహాసభ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, నరేంద్రుల అను, పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్ కుమార్, తాటిపల్లి సుబ్బారావు, మేడా రాకేష్, ఓరుగంటి పవన్, సైఫా సాత్విక్, బోనగిరి రవికిరణ్, సత్య%శీ%దర్, నాగరాజు, జయశంకర్, కటకం బాలకృష్ణ, పసుమర్తి వాసు, పసుపుల పుల్లారావు, దివ్వెల నాగేశ్వరరావు, భోనగిరి రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆసుపత్రి భవన నిర్మాణానికి.. నిధులు మంజూరు చేసి స్థలం కేటాయించడం మరచిపోయారు



**వరంగల్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి గతంలో స్థానిక డివిజన్ లో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించడం జరిగింది. హెల్త్ సెంటర్ కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండ సురేఖ సహకారంతో భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. అయినప్పటికీ నిర్మించడానికి స్థలం లేక పోవడంతో స్థానిక డివిజన్ లో ఉన్న ఓరుగల్లు జిల్లా సహకార సేవా సంఘం నుండి 20 గుంటలు భూమిని ఆస్పత్రికి కేటాయించాలని కార్పొరేటర్ పల్లం పద్మ వినతి పత్రం అందజేశారు.

## చిన్నారుల సామూహిక అక్షరాభ్యాసం



**బాలాపూర్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసనలు నిర్వహించారు. చిన్నారులకు ఆలయ పురోహితులు బీజా అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఆలయ పురోహితులు సరస్వతీ మాత అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి విశేష పూజలు అందించారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అధిక సంఖ్యలో అక్షరాభ్యాసం చేయించడం విశేషం. చిన్నారులు, తల్లిదండ్రులతో ఆలయం కోలాహలంగా మారింది. భక్తుల సౌకర్యార్థం ఎండల నుండి ఉపశమనం పొందేందుకు టెంట్లు వేయించి, మంచినీరు అందుబాటులో ఉంచారు. ఆలయంలో ఏర్పాట్లకు భక్తులు సంతృప్తి చెందినట్లుగా ఈఓ ఎన్ లావణ్య తెలిపారు.

## బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి గంట రవికుమార్



**వరంగల్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంఘటన) చంద్రశేఖర్ జీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశం ఒక సాధారణ పదవి కాదని, కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టే గౌరవ భాద్యతగా భావిస్తున్నాను. నాపై నమ్మకాన్ని ఉంచిన పార్టీ నాయకత్వాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో బీజేపీ బలపడి, ప్రతి బూత్ స్థాయిలోనూ పార్టీ బలోపేతం అయ్యేలా శ్రమిస్తాను. వరంగల్ జిల్లాలోని మండలాల నుంచి నగర డివిజన్ల వరకు, పట్టణాల నుంచి గ్రామాలకు పార్టీ సిద్ధాంతాలను, ప్రజా ఉద్యమాలను మరింత వ్యాప్తి చేసే దిశగా ముందుకు సాగుతాను. పార్టీ సీనియర్ నేతల మార్గదర్శకత్వంలో, రాష్ట్ర జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా జిల్లా స్థాయిలో కార్యక్రమాలను అమలు చేస్తాను. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే నా మొదటి ప్రాధాన్యత. స్థానిక సంస్థల, కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను విజయం సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందిస్తాను. పార్టీలో ఉన్న అనుభవజ్ఞులైన నాయకులను, సమర్థ కార్యకర్తలను, కొత్త తరం యువతను ఒకతాటిపైకి తీసుకువచ్చి, సామాజికంగా ప్రభావం చూపే ఉద్యమాలను చేపట్టి ప్రజలకు పార్టీ అసలైన సంకల్పాన్ని తెలియజేస్తాను. ప్రతి కార్యకర్తను ఆదరిస్తూ, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వారి శ్రమను గౌరవిస్తూ, పార్టీలో సత్వర నిర్ణయాలు తీసుకునేలా ముందుకు వెళ్తానని అన్నారు.

## పార్టీ మనుగడ కోసమే వైసీపీ ఫీజు పోరు

- నాడు ఫీజులు బకాయిలు పెట్టి నేడు పోరాటమా
- విద్యార్థుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు



**బెల్లంకొండ, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** తప్పులు తాను చేసి, చేసిన తప్పులకు ప్రజలు బుద్ధి చెబితే పార్టీ మనుగడ కోసం వైసీపీ అధినేత జగన్ అందోళనలు అంటూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గంగారావు మాట్లాడుతూ గత 5 ఏళ్లకు రూ.4,271 కోట్లు ఫీజు బకాయిలు పెట్టిన వైసీపీ అధినేత జగన్, విద్యార్థుల కోసం పోరాటం చేస్తానని చెప్పటం హాస్యస్పదంగా వుందని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవటానికి ఫీజు పోరు అంటూ మరో కొత్త డ్రామాకు తెరతీస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ నాయకులు ఉనికి కోసం చేసే దొంగ పోరులను ప్రజలు, విద్యార్థులు నమ్మటానికి సిద్ధంగా లేరని తెలిపారు. విద్యార్థుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు వైసీపీ సీనియర్లు ఒక్కొక్కరు వైసీపీకి గుడ్‌బై చెబుతుంటే, వలసలను నివారించడంలో విఫలమైన జగన్ పార్టీ మనుగడ కోసం కూటమి ప్రభుత్వంపై ఆందోళనలు చేపడుతున్నారని గంగారావు వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్లపై, విద్యుత్ చార్జీల పెంపుపై పోరు అంటూ చేస్తున్న వీధి నాటకాలకు ప్రజల నుంచి కనీస స్పందన రాలేదని, అందుకే జనవరిలో జరగాల్సిన ఫీజు పోరును వాయిదా వేశారన్న స్పష్టమైందన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా కాలేజీలకే నేరుగా ఫీజులు చెల్లించే విధానాన్ని మార్చేసి తల్లుల ఖాతాలకే అంటూ తన రాజకీయ అవసరాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డిని విమర్శించారు. వైసీపీ పాలనలో ఎంతో మంది విద్యార్థులను ఫీజు విషయంలో కళాశాల యాజమన్యాలు వేధించాయని, కొన్ని చోట్ల హాల్ టిక్కెట్లు నిలిపివేసి, పరీక్షలు రాయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేశారు. ఏడు లక్షల మంది విద్యార్థులను వైసీపీ ప్రభుత్వం విద్యకు దూరం చేసిందని ఆరోపించారు. విద్యార్థుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ కి లేదని, ప్రచార ఆర్భాట కోసం, పార్టీ మనుగడ కోసం చేసే ఫీజు పోరులో విద్యార్థులెవ్వరు మద్దతు ఇవ్వరని వెల్లడించారు.

## కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే బడ్జెట్

- బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు మొండి చేయి
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి



**ముస్తాబాద్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదవారిని అణగదొక్కుతూ తొక్కుతూ దనికులను ఇంకా ధనవంతులు చేసే విధంగా ఉందని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఈ దేశంలో బడ్జెట్ అంతా పేద ప్రజల నుండి మధ్య తరగతి ప్రజల నుండి పన్నుల రూపేనా 52 లక్షల 65 వేల 300 వందల కోట్ల రూపాయలు వసూలు జేసి అందులో 12 లక్షల కోట్లు పేదలకు బడ్జెట్ లో కేటాయించి మిగతా లక్షల కోట్లను దేశంలో ఉన్నటువంటి కార్పొరేట్ శక్తులకు, ధనవంతులకు, పారిశ్రామిక వేత్తలకు అనేక విధాలుగా అండగా నిలుస్తూ ధనవంతులను ఇంకా ధనవంతులుగా చేసేటువంటి బడ్జెట్ లా ఉందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వలేదని దేశంలో విద్యా, ఉపాధి అవకాశాలతోనే పేదరికాన్ని రూపు మాపవచ్చు కానీ వాటికి బడ్జెట్ లో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. బీసీలకు 2,800 కోట్లు కేటాయించి, దేశంలో 66 శాతం ఉన్న బీసీలను మరొక్కసారి కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను పరోక్షంగా అనగదొక్కే విధంగా కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని, త్వరలో ఎన్నికలు జరగబోయే ఢిల్లీ, బీహార్ రాష్ట్రలకు ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అలానే బీజెపి ప్రభుత్వం ఏ రాష్ట్రాలలో ఉందో అక్కడ పెద్ద మొత్తంలో డబ్బులు కేటాయించడం జరుగుతుందని వెల్లడించారు. మన తెలంగాణ రాష్ట్రం ద్వారా జీఎస్టీ రూపంలో ట్యాక్స్ ల రూపంలో వేల కోట్ల రూపాయలు కేంద్ర తీసుకుంటూ తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపించేటువంటి పరిస్థితి కనబడుతోందని. బడ్జెట్ లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గానీ బయ్యారం ఉక్కు కర్మాగారం కానీ గిరిజన యూనివర్సిటీ లాంటి సమస్యలు గానీ ఐఐటీ గాని ఐఐఎం గానీ రైల్వే ప్రాజెక్టులు గానీ నీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడం గాని ఏది ఇవ్వకుండా తెలంగాణకు మరొక్కసారి అన్యాయం చేసిందని తెలిపారు. ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని తెలియజేశారు.

## వ్యర్థాలను సేకరించే కుటుంబాలకు రిలయబుల్ ట్రస్ట్ చేయూత




**గన్నవరం, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** హైదరాబాద్ కు చెందిన రిలయబుల్ ట్రస్ట్, స్వచ్ఛంద సంస్థ, గన్నవరంలోని పునాదిపాడు గ్రామ పరిసరాల్లో చెత్తాచెదారాన్ని సేకరించే సుమారు రెండు వందల కుటుంబాలకు ఆకలి నివారణ- కిరాణా కిట్‌లను పంపిణీ చేసింది. పిల్లలు, మహిళలు ఆకలితో బాధపడుతున్న సంఘాలను ఆదుకోవడం ఈ చారిటీస్ ప్రోగ్రామ్ లక్ష్యం. చెత్త ఏరుకునే పిల్లల కోసం సాయంత్రం ట్యూషన్ సెంటర్‌లను నిర్వహిస్తున్న ఆదర్శ విద్యా కేంద్రాలు ఈ అవసరాన్ని గుర్తించాయి. ఈ కేంద్రాలకు హాజరయ్యే చాలా మంది పిల్లలు అల్పాహారం లేకుండా పాఠశాలకు వెళతారు. కొంతమంది విద్యార్థులకు పాఠశాలలో మధ్యాహ్న భోజనమే వారి రోజు భోజనం. తమ పిల్లలను సాయంత్రం ట్యూషన్ సెంటర్లు, పాఠశాలలకు పంపే వ్యర్థాలను సేకరించే వారి కుటుంబాలకు రిలయబుల్ ట్రస్ట్ అవసరమైన కిట్‌లను పంపిణీ చేయడం ఈ సమస్యను పరిష్కరించడంలో కీలకమైన దశ. ఈ ప్రయత్నం ఈ పిల్లల చదువుకు తోడ్పడుతుంది. రిలయబుల్ ట్రస్ట్ నుండి టి రవి, సత్యానందం సుధీర్, లిటిల్ హోప్ ట్రస్ట్, టి పవన్, వెంకట్ రమణ, లిటిల్ హోప్ ట్రస్టీ శ్రీ విఘ్నేష్, ఆదర్శ విద్యా కేంద్రాల డైరెక్టర్ బ్లెస్సీ వెస్లీ పంపిణీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పిన్నమనేని శ్రీలక్ష్మి అధ్యక్షత వహించారు.

## విజయవంత మైన ప్రేరణ జాబ్ మేళా



**చింతూరు, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, రంపచోడవరం ఓ ఎస్ డి జగదీష్ అడహల్లి, చింతూరు సబ్ డివిజన్ ఏఎస్పీ పంకజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎర్రంపేట ఏపీ ఆర్ స్కూలు ప్రాంగణమునందు ప్రేరణ(జాబ్ మేళా) ప్రోగ్రాం చింతూరు సబ్ డివిజన్ పోలీసు డిపార్ట్మెంట్ నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది. ఈ జాబ్ మేళా నందు ఎన్నో సోర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ ఉన్నికృష్ణన్, హెచ్ఆర్ ప్రవీణ్ కుమార్, వారి సిబ్బందితో హాజరై, వివిధ కంపెనీలకు ఎంప్లాయ్ రిక్రూట్మెంట్ నిర్వహించగా చింతూరు సబ్ డివిజన్ వివిధ గ్రామాల నుండి అభ్యర్థులు సుమారు 105 మంది హాజరవడం జరిగింది. మారుమూల గ్రామాల నుండి ప్రభుత్వ స్కూల్స్, కాలేజీ నందు చదువుకుని, అవగాహనలేమి, సరైన మార్గదర్శకత్వం లోపించుటవలన, నిరుద్యోగిగా ఉండరాదని, అలాంటి వారికి పోలీస్ తరఫున మార్గదర్శకం కలిగించి, గ్రామీణ ప్రాంత విద్యావంతులను ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని దృఢ సంకల్పంతో ప్రేరణ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాంకు సిఐ చింతూరు టి.దుర్గాప్రసాద్, సిఐ ఎటపాక ఎం కన్నప్ప రాజు, ఎస్ఐ చింతూరు పి.రమేష్, ఎస్సై మోతుగూడెం కే.శివ నారాయణ, పోలీస్ సిబ్బంది హాజరైనారు. ఈ ప్రోగ్రాం నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## గూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**ముస్తాబాద్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** ప్రముఖ వైద్యులు డాక్టర్ చింతాజు శంకర్ ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ రాజారాం శంకర్ లను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరం నిర్వహించాలని కేకే మహేందర్ రెడ్డి కోరగా ఇట్టి వైద్య శిబిరంలో 1500 పై చిలుకు గ్రామ ప్రజలు రక్త పరీక్షలు సంబంధిత అనారోగ్య పరీక్షలు చేయించుకోగా అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు.. వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ తో సామాజిక ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ నెల 7న హైదరబాద్ లో జరిగే లక్ష డప్పులు. వేల గొంతులు బహిరంగ సభకు సంబందించిన పోస్టర్ ను అశ్వారావుపేట మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదిన జరిగే భారీ బహిరగా సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక మాదిగ బిడ్డ డప్పులతో రావాలని పిలుపు ఇచ్చారు. ఈ సభతో రాష్ట్ర ప్రభుత్వం మేడలు వంచి ఏబిసిడి రిజర్వేషన్ సాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు అశ్వరావుపేట మాదిగ యువత పాల్గొన్నారు.

## మార్కండేయ విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే పూజలు



**వలిగొండ, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామం లో మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు వివిధ గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## వైశ్య సంఘం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

### విద్యార్థుల కు నోట్ పుస్తకాలు పెన్లు పంపిణి



**దమ్మపేట, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** దమ్మపేట మండల కేంద్రం లో గల గీతంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్లు పలకలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ కో ఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు ఆర్య వైశ్య మహా సభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్ లు విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అందరు క్రమ శిక్షణ తో కూడిన చదువు చదవాలి అని ఉపాధ్యాయ లను గౌరవించి వారి చెప్పినా విద్య బుద్ధులను అలవార్చుకోవాలి అని ఈ గీతంజలి స్కూల్లో చదివిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు, మీరు కూడా ఉన్నత శిఖరాలు చేరాలి అని అన్నారు, ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ మెడిది వెంకట రత్నం, దమ్మపేట మండల పట్టణ అధ్యక్షులు పసుమర్తి రాంబాబ్రం, దారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, అత్తులూరి పోసి, ప్రదీప్, వినోద్, మనో, జగదీష్, సాయి, స్కూల్ ఉపాధ్యాయులు , విద్యార్థులు, పాల్గొన్నారు.

## పోచమ్మ జాతరకి వసతులు కల్పించాలలి

### మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం





**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్ (విలీన గ్రామం) గ్రామంలో కొత్త వార్డు ఆఫిస్ సమీపం లోని నూతనంగా నిర్మించిన బంగారు పోచమ్మ భూలక్ష్మి శ్రీలక్ష్మి సహిత గ్రామ శిల (బొడ్డురాయి) ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇట్టి బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి ఊరు మొత్తం కలిసి చేసుకోవడం జరుగుతుంది. వచ్చే బుధవారం నుండి ఐదు రోజులపాటు ఈ జాతర కొనసాగుతుంది. ఈ జాతర కు కావలసిన నీటి వసతి, లైటింగ్, మున్సిపల్ సిబ్బంది, సానిటైజింగ్ సిబ్బంది, మొదలగు కనీస వసతులు కల్పించి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు.

# రైతు బజార్లలో దళారి వ్యవస్థను అడ్డుకుంటాం

### మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** రైతు బసాలను రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తామని దళారీ వ్యవస్థను అడ్డుకుంటామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపేట రైతుబజార్ ను సందర్శించి ప్రతి రైతు సమస్యలను అడిగి తెలుసుకుని రైతు బజారుకు వచ్చే వినియోగదారుల అభిప్రాయాలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు బజార్లలో దళారీ వ్యవస్థకు ప్రమేయం లేదని స్టాల్స్ ఉన్న రైతులు పండించిన పంటను నేరుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతు బజార్లలో వినియోగదారులకు అధికారులు సూచించిన ధరలకు అమ్మి నాణ్యమైన కూరగాయలను ఇవ్వాలని చైర్మన్ సూచించారు. పాలకవర్గం సభ్యులు మరియు అధికారులతో కలిసి రైతుబజారును పూర్తిగా తిరిగి ప్రతి స్టాల్ ను పరిశీలించి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అలాగే మార్కెట్ కు వచ్చే వినియోగదారుల అభిప్రాయాలు కూడా వినడం జరిగిందని తెలిపారు. కొత్తపేట రైతు బజార్ ఎదురుగా రైతులకు నష్టం కలిగేలా సాయంత్రం వేళలో కొంతమంది దళారులు అమ్ముతున్న విషయం రైతులు తమ దృష్టికి తేవడం జరిగిందని అట్టి దళారి వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని అన్నారు. రైతు బజార్లలో ధరల పట్టిక ప్రకారం అమ్మాలని లేనిచో చర్యలు తప్పవని రైతులకు ఏ సమస్య ఉన్న వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి, కమిటీ సభ్యులు బండి మధుసూదన్ రావు, పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, దోమలపల్లి అంజయ్య, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ స్రవంతి తోపాటు సూపర్ వైజర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కార్పొరేట్లను కాపాడే విధంగా కేంద్ర బడ్జెట్

### బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు అన్యాయం: సిపిఎం



**ఉప్పల్, జనవరి 3 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంటులో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు మాట్లాడుతూ ఇద్దరు కేంద్రమంత్రులతో సహా 8 మంది బీజేపీ ఎంపీలున్నా రాష్ట్రానికి నిధులు రాబట్టలేకపోయారని విమర్శలు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని ఆరోపించారు. బడ్జెట్ బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.వినోద ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు సామల నాగరాజు, ఊర్మిళ, ఉపేందర్, వై.వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు జె.పట్టాభి రామయ్య, వెంకటేష్, మురళీమోహన్, ఆంజనేయులు, రవి, శ్రీనివాస్, ఉపేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం చేయించిన డా.శ్రీనివాస్




**బెల్లంకొండ, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో బీసీ అంగన్వాడి కేంద్రం నందు వసంత పంచమి వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి పాల్గొని సోమవారం ఆయన మాట్లాడుతూ బసంత పంచమి ప్రాధాన్యతను తెలియపరుస్తూ విద్యాభ్యాసానికి ప్రారంభం. అక్షరాభ్యాసం అక్షరాలను దిద్దించడంతో విద్యాభ్యాసం ప్రారంభం అవుతుంది."అక్షరం " అంటే క్షయము లేనిది, నాశనం లేనిది అని అర్థం. మనం సంపాదించే సంపదల్లో ఏదైనా నశిస్తుంది కానీ,అక్షర సంపద, విద్యా సంపద మాత్రం నశించదు. అటువంటి అక్షరాభ్యాసాన్ని ప్రారంభించే ముందు సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమేసదా అని చదువుల తల్లి అయిన శ్రీ సరస్వతీ దేవిని ప్రార్థించడం ఆచారం. చదువుల తల్లి అక్షరాల అధిదేవత, విద్యాధిదేవత, పుస్తకపాణిని, జ్ఞానప్రదాయిని అయిన సరస్వతి జన్మదిన%శీ% మాఘ మాసం శుక్ల పక్ష పంచమి. ఈ సందర్భంగా జరుపుకునే పండుగే పంచమి.దీనికే వసంత పంచమి అని కూడా అంటారు .విద్యలకు అధిదేవత అయిన సరస్వతీ దేవి బ్రహ్మదేవుడి దేవేరి. తెల్లటి పద్మంపైన కూర్చుని,తెల్లని దుస్తులు, పువ్వులు,తెల్లని పూసల కంఠహారం ధరించి వీణను, పుస్తకములను ధరించి ఉన్న సరస్వతీ దేవి, దేవత,చల్లని తల్లి సరస్వతీ దేవి జన్మదినమైన శ్రీ పంచమి పండుగకు దక్షిణభారతంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటారు. శ్రీ పంచమి నాడు చిన్నారులకు విష్ణు కేశవ శివంశు కిషోర్ వైష్ణవి చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పార్వతి సుష్మ తల్లిదండ్రులు శ్రీనివాసరావు శిరీష అంజలి ఆయుష్ సిబ్బంది వెంకటరామయ్య పాల్గొన్నారు.

# పెదపూడిలో సూర్య దేవుడి రథయాత్రను చూసి వద్దాం రారండి..





**పెదపూడి, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ గ్రామంలో భారతదేశంలోనే ఏకైక వైష్ణవ సాంప్రదాయంతో పూజలందుకుంటున్న సూర్య దేవాలయం లో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.కలియుగ ప్రత్యక్షదైవంగా భక్తులు కొలుచుకునే శ్రీ సూర్యభగవానుని జయంతి నేడే, అలాగే రథసప్తమి కూడా. హిదువులు మాఘశుద్ధ సప్తమి రోజున రథసప్తమిని అంగరంగవైభవంగా జరుపుకుంటారు. సూర్యభగవానుడు వేరు. సూర్య గ్రహము వేరు, ఈ రెండింటిని అన్వయించి పూజించడం మన పూర్వీకుల అనాగరికతకు అద్దం పడుతుంది. సూర్యగోళము మండుతున్న అగ్నిగోళం, సూర్యభగవానుడు కన్యపుమహాముని కుమారుడు తేజోవంతుడు భార్యా, బిడ్డలు ఉన్న దేవతామూర్తి, రథసప్తమి, సూర్యజయంతిని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని దేవాలయాలలోనూ ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు. పెదపూడి మండలంలోని గొల్లలమామిడాడలోగల శ్రీ ఉషా, పద్మిని, ఛాయా, సౌంజ్ఞ సమేత శ్రీ సూర్యనారాయణస్వామి జయంతి, రథసప్తమి వేడుకలు నేడు నిర్వహించనున్నారు. లోకసాక్షి ఐన ఆ సూర్యభగవానుని అర్చించి ఆయన కరుణా కటాక్షాలను పొందే సుదినమే మాఘశుద్ధ సప్తమి అదే ఆయన జన్మ తిథి, సప్తమి. సూర్యుడు జన్మించిన ఈ మాఘమానంలో రథసప్తమినాడు సూర్యుడిని పూజించే అవకాశంలేనివారు ఏదొ ఒక ఆదివారం పూజించినా సత్ఫలితం ఉంటుందని పెద్దలంటారు. రథసప్తమి నాడు సూర్యోదయానికి పూర్వమే స్నానాధికాలు చేసి సూర్యోదయానంతర దానాలు చెయ్యాలి. సూర్యభగవానుని ఎదుట ముగ్గువేసి ఆవుపిడకలపై ఆవుపాలతో పొంగలిచేసి చిక్కుడాకులపై ఆ పొంగలిని ఉంచి ఆయనకు నివేదన ఇవ్వాలి.ఇతర మాసములలో సప్తమి తిథులకన్నా మాఘమాసమందలి సప్తమి బాగా విశిష్టమైనది. సూర్యునిగమనం ఏడుగుర్రములు పూన్చిన బంగారు రథం మీద సాగుతుందని వేదము. న్యాగమనం ప్రకారం ఉత్తరాయణము, ధక్షిణాయనము అని రెండు విధములు ఆషాడమాసం నుంచి పుష్యమాసం వరకూ ధక్షిణాయనము, సూర్యరథం ధక్షిణాయనంలో ధక్షిణదిశగా పయనిస్తుంది తర్వాత సూర్యుడు మకరరాశి ప్రవేశం ఉత్తరాయణ ప్రారంభసూచకము కావునా రథసప్తమి అను పేరు వచ్చినది. అందుకే ఈరోజు పవిత్ర దినంగా భావించి భారతీయులు సూర్యుని ఆరాధిస్తారు. 'భా' అంటే సూర్య కాంతి, 'రతి' అంటే సూర్యుడు కావున సూర్యుడిని ఆరదించువారందరూ భారతీయులు. 'భారతి' అంటే వేధమాత, వేధమాతను ఆరాదించువారు. భారతీయులే. మాఘశుద్ధ సప్తమి సూర్యగ్రహంతో సమానము. ఆరోజు అరుణోదయ వేళ స్నాన, జప, అర్ఘ్య ప్రధాన, తర్పణ, ధానాదుల్ని అనేక కోట్ల పుణ్య ఫలములను ఆయురారోగ్యసంపదలను ఇచ్చును. ఇట్లు రథసప్తమి వ్రతముచే సూర్యభగవానుని అనుగ్రహంచే ఆయు: ఆరోగ్యాధి సకల సంపదలు కురియునని పురాణ ప్రభోదము. కాకినాడ జిల్లా పెదపూడి మండలంలో గల గొల్లలమామిడాడ శ్రీ ఉషా, పద్మినీ, ఛాయా, సౌంజ్ఞ సమేత శ్రీ సూర్యనారాయణస్వామికి రథషప్తమి, సూర్యజయంతి ఉత్సవాలతో పాటుగా ఈ నెల 8వ తేదీ శనివారం కళ్యాణ మహొత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కొవ్వూరిశ్రీనివాస బాలకృష్ణారెడ్డి, ఉత్సవకమిటీనేత మాజీ జెడ్పీటీసీ నత్తి భగవాన్రెడ్డి, తమలంపూడి శివరామారెడ్డి, ఆలయ కార్య నిర్వాహణాధికారి పాటి సత్యనారాయణ తెలిపారు.

## రంగన్నగూడెంలో పెరిగిన భూముల విలువ


### ఫలించిన రంగన్నగూడెం గ్రామ ప్రజా ప్రతినిధుల కృషి

### ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు



**బాపులపాడు, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఉన్న వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ విలువ చుట్టు ప్రక్కల గ్రామాలకంటే అతి తక్కువగా ఉండటంతో గత నెలలో రంగన్నగూడెంలో వ్యవసాయ భూముల విలువను కనీసం 30 లక్షలకు పెంచాలని గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు తదితరులు కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ జిల్లా రిజిస్ట్రారుకు, జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేసిన మీదట ఆ వినతి పత్రాన్ని జిల్లా మార్కెట్ విలువల రివిజన్ కమిటీకి పంపి రంగన్నగూడెం గ్రామ స్థాయిలో భూముల మార్కెట్ విలువలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వటం జరిగింది. ఈ నివేదిక ఆధారంగా ఫిబ్రవరి 1వ తేదీ నుంచి రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో వ్యవసాయ భూముల ధరలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిన సందర్భంగా రంగన్నగూడెంలోని వ్యవసాయ భూములకు కనీస మార్కెట్ విలువ 23లక్షలుగా నిర్ణయించటం జరిగింది. గ్రామంలో ఇళ్ళ స్థలాలకు పనికి వచ్చే వ్యవసాయ భూములకు కనీసం మార్కెట్ విలువ ఎకరానికి 30 లక్షలుగా నిర్ణయించారు. రంగన్నగూడెం గ్రామ ప్రజా ప్రతినిధులు కోరిన విధంగా రంగన్నగూడెంలో వ్యవసాయ భూముల మార్కెట్ విలువ పెంచటానికి కృషి చేసిన గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుకి, రాష్ట్ర ప్రభుత్వానికి రంగన్నగూడెం గ్రామ ప్రజా ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం నుండి సోమవారం ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో క్రయ, విక్రయాలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధిక ఫీజులు వసూలు చేసే విషయాన్ని కృష్ణాజిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ ఎమ్.ఎస్.జి.కె మూర్తి దృష్టికి తీసుకురాగా త్వరలోనే సబ్ రిజిస్ట్రార్ లబ్ధిదారులు, స్టాంపు వెండర్లు, డాక్యుమెంట్ రైటర్లు, బాపులపాడు మండల ప్రజా ప్రతినిధులతో ఒక అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి కానుమోలు సబ్ రిజిస్ట్రార్ పరిధిలో క్రయవిక్రయాలు పారదర్శకంగా జరగటానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటామని జిల్లా రిజిస్ట్రార్ హామీ ఇచ్చారని ఆళ్ళ తెలిపారు.

## నేతలకు గుబులు పుట్టిస్తున్న బిసిల ఐక్యతా రాగం



**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** మారిపోయిన ఏం ఎల్ సి ఎన్నికల పరిస్థితి ఎప్పటిలాగే కాంగ్రెస్ రెడ్డి సామాజిక వర్గానికి పెద్దపీట వేయడంతో బీసీ సామాజిక వర్గ నేతలకు చుక్కెదురైనట్లు ఐనది ఈ సారైనా బడుగు బలహీనర్గాలకు ఏం ఎల్ సి పీఠం దక్కుతుందనే ఆశావహుల కు నిరాశే మిగిలినట్టైనదని అనుకుంటున్నారు పట్టభద్రులు ఏది ఏమైనా బీసీ గళం కరీంనగర్ గడ్డ మీద ఎక్కువగా వినిపిస్తోంది. రాజకీయ పార్టీలు ఎప్పుడు ఉన్నత సామాజిక వర్గాలకే అవకాశం ఇస్తుండటంతో ఈసారి బీసీ ల నుంచి వ్యతిరేకత ఏర్పడే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు బీసీ పట్టభద్రులు అంత ఒక్కటై స్వతంత్ర అభ్యర్థి నీ బరిలో దింపితే రాజకీయ పార్టీలు గట్టి పోటీ ఎదుర్కోక తప్పదని అనుకొంటున్నారు ఏం ఎల్ సి ఎన్నికల పోరులో రెడ్డి సామాజిక వర్గం ఇటు బీసీ సామాజిక వర్గం డి అంటే డి అనే స్థాయిలో ఉన్నట్లు తెలుస్తుంది దన బలం ఎక్కువ ఉన్న ప్రజాబలం కూడగట్టని పరిస్థితులు ఏం ఎల్ సి అభ్యర్థులు సవాలుగా తీసుకుంటేనే విజయం సాధిస్తారని పట్టభద్రుల సమస్యలు తీరాలంటే సామాజిక న్యాయం జరగాలంటే వెనుక బడిన కులాలు ఒక్కటై బీసీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకునే రాజకీయ పార్టీల కు వెనుక బడిన సామాజిక వర్గం దూరం కాక తప్పదనే అంటున్నారు బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మీద ఫైర్ అయిన బీసీ నేతలు ఒక పక్క బిసిల కోసమే బీసీ కులగణన అనిచెప్పి అందరికీ సమ న్యాయం చేస్తామని ఎన్నో మాటలు ఇప్పుడు ఎటుపోయాయని రెడ్డి సామాజిక వర్గానికి ఏం ఎల్ సి టికెట్ ఇవ్వడానికి కారణం ఏమిటో చెప్పాలని ప్రజలు అంటున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటని ఫైర్ అయ్యారు కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల స్థానానికి అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డిని ఎంపిక చేయడం వ్యతిరేకిస్తున్నామని బీసీ సంఘాలు సైతం తెలియజేశారు. ఈ కాంగ్రెస్ పార్టీ రెడ్ల కాంగ్రెస్ పార్టీ గా నిరూపణ అయ్యిందని ఇప్పుడు రాహుల్ కాంగ్రెస్ కాదని గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు అన్ని పార్టీల కంటే ఎక్కువ సీట్లు కేటాయిస్తామని చివరకు అందరికంటే తక్కువ సీట్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎన్నికల్లో మా బిసిల పవర్ ఎంటో తెలుస్తుందని బిసి సంఘాలు అంటున్నారు.

# కార్పొరేట్ ముంగిట్లో ముగ్గయి వెలిసిన కేంద్ర బడ్జెట్

### అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదగిరి



**నారాయణపేట, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** నరేంద్ర మోడీ నాయకత్వంలో గల బిజెపి కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ కార్పొరేట్ శక్తుల ముంగిట్లో ముగ్గయి వెలిసిందని అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఎ ఐ యు కె స్ )జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి అన్నారు. బడుగు బలహీన వర్గాల, కార్మిక ముఖ్యంగా పేద మధ్యతరగతి రైతులకు వ్యతిరేకమైనదని అన్నారు. దేశ రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ వారు పెట్టిన పెట్టుబడులు రాక రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటుందన్నారు. వ్యవసాయ రంగాన్ని వదిలి ఇతర రంగాలపై ఆధారపడుటకు దేశంలో రైతాంగం ప్రయత్నిస్తుందని చాలామంది రైతులు వ్యవసాయం గిట్టక పట్టణాలకు నగరాలకు వెళ్లి నిర్మాణ రంగంలో పని చేస్తున్నారన్నారు ఇది ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని అన్నారు. ప్రభుత్వం కార్పొరేట్లకు వడ్డీ రాయితీలు రుణమాఫీలు అందిస్తూ దేశానికి అన్నం పెట్టే రైతుకు సున్నం పెడుతుందన్నారు. దేశానికి వెన్నెముక రైతు అంటూ రైతే రాజు అంటూ రైతులను కొటేషన్లకే వాడుకుంటూ వారిని సంక్షోభం నుండి గట్టెక్కించే ప్రయత్నం బడ్జెట్ లో లేదన్నారు. సంవత్సరాల కొలది దేశ రైతాంగం తమ పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావటం లేదని రైతు పెట్టుబడి పై 50 శాతం కలిపి ధర నిర్ణయించాలని మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని దేశంలో 70 శాతం వ్యవసాయ ఆధారిత రంగాలపై ఆధారపడి జీవిస్తున్న సగటు జీవిని ఈ బడ్జెట్ లెక్కలోకే తీసుకోలేదు అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతు తన పంట రుణం మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పరిమితి పెంచినమని సంకలు గుద్దుకుంటూ సంబరపడుతుంది కానీ ఏ ఒక్క బ్యాంకు కూడా ఒక రైతుకు ఎంత భూమి ఉన్నా లక్ష 60 వేల కంటే ఎక్కువ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రైతాంగాన్ని మభ్య పెట్టడం కోసం పచ్చి మోసపూరితమైన మాటలు చెప్తుందన్నారు. సేంద్రియ వ్యవసాయం పెంచాలని పేరుతో ఎరువులపై సబ్సిడీలు తగ్గించిందన్నారు. కూరగాయలు, పండ్లు, పూలు పండించే రైతులకు సబ్సిడీలు ఇచ్చి ఉత్పాదక శక్తిని పెంచుటకు ప్రయత్నమే లేదన్నారు. మౌలిక వసతులు ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల కల్పన, ఆధునిక వ్యవసాయ పరికరాల సబ్సిడీపై పంపిణీ, పాడి పరిశ్రమ బలోపేతం తదితర వ్యవసాయ పరిశ్రమలు, వ్యవసాయ రంగ ఆధారిత ఉత్పాదక శక్తిని పెంచే విధంగా ఈ బడ్జెట్ లేదన్నారు. పచ్చి రైతు వ్యతిరేక, బడుగు బలహీన వర్గాల వ్యతిరేక బడ్జెట్ కార్పొరేట్ల కొమ్ము కాస్తూ వారి అనుకూలమైన బడ్జెట్ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడాన్ని అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐ యుకేఎస్) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. బడ్జెట్ ను పునః పరిశీలించి దేశ రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించి వ్యవసాయ సంక్షోభం నుండి రైతాంగం బయటపడే విధంగా బడ్జెట్ను రూపొందించాలని లేనియెడల దేశాల రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

# నకిలీ దస్తావేజుల సృష్టికర్తలపై ఫిర్యాదు

## జిల్లా కలెక్టర్‌కు బీజేపీ నేత మాసం గణేష్ వినతి



**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్‌లోని అల్కాపురి కాలనీలో హౌస్ నంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. లోగడ ఇక్కడి ప్రాంతంలో నకిలీ దస్తావేజుల మూలంగా నష్టపోయిన ప్రజలు, కొనుగోలుదారులు ఎంతోమంది నేడు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని, ప్రజలు నష్టపోకుండా అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని సోమవారం 9వ డివిజన్ బిజెపి నేత మాసం గణేష్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా అల్కాపూర్ లో తప్పుడు ఇంటి నెంబర్లు ఆధారంగా చేసుకుని స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిది అధికారాన్ని అడ్డం పెట్టుకుని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూములు అమ్మకాలు చేపడుతున్న విషయాన్ని లోబడనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అయినా కూడా ప్రస్తుతం ఇక్కడి అల్కాపురి ప్రాంతంలో ఇంటి నెంబర్ 8 - 6- 359 /ఏ /2/ ఏ/ఏ/1 రేకుల కప్పు గలదానిపై రిజిస్టర్డ్ దస్తావేజును సృష్టించి విక్రయాలు చేపట్టారని, అసలు ఇంటి నంబర్ పై అనుమానం, సందేహాలు ఉన్నాయని, ఆ ఇంటి పక్కనే ఉన్న ఇంటి నెంబర్ 8 -3-359 /ఏ /2 /ఏ గల సిరిస్‌తో ఉందని, ఇంటి పక్కనే ఒక సిరీస్ లేకుండా నంబర్లు ఎలా కేటాయించారో తెలియని పరిస్థితి ఉన్నందున ఈ ఇంటి నంబర్‌పై, రిజిస్టర్ దస్తావేజుపై విచారణ జరపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఏదో ఇంటి నెంబర్లు సృష్టించి అల్కాపురిలో ఇలాంటి విక్రయాలు జరుపుతు తప్పుడు దస్తావేజులు సృష్టిస్తున్నారని, అందుకే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రజలు కొనుగోలుదారు నష్టపోకుండా తగిన నివారణ చర్యలు చేపట్టగలరని మాసం గణేష్ విజ్ఞప్తి చేశారు.



## అధిక ధరలకు రక్తాన్ని అమ్ముతున్న బ్లడ్ బ్యాంకులు

### నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు


### ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్

**కరీంనగర్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బ్లడ్ సెంటర్ ను సీజ్ చేయాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా ఆడిషనల్ కలేక్టర్ ఫ్రఫుల్ దేశాయ్ కు ఫిర్యాదు చేశారు. ఆనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ జిల్లా హెడ్క్వార్టర్స్ లో కరీంనగర్ బ్లడ్ సెంటర్ పేర నిర్వహిస్తున్న బ్లడ్ సెంటర్‌ను సీజ్ చేసి సంబంధిత నిర్వాహుకులపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిల్వ చేసిన రక్త నిల్వలను ప్రైవేటు బ్లడ్ సెంటర్ నిర్వహుకులకు బ్లడ్ అధిక ధరలకు విక్రయిస్తున్నారని బ్లడ్ నిమిత్తం వెళ్ళిన వారికి ప్రైవేటు సెంటర్స్ వారిని సంప్రదించండి. బ్లడ్ కొరత ఉందంటూ తేగేసి చేప్తున్నారన్నారు. ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ లో పనిచేసే సిబ్బంది నగరంలోని ప్రైవేటు బ్లెడ్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్ గామారి రక్త నిల్వలు లేవని కృత్రిమ కోరత సృష్టించి అధిక ధరలకు రక్తాన్ని అమ్ముతున్నారన్నారు. కరీంనగర్ రక్త నిధి కేంద్రాల నిర్వాహకుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యుగంధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్, మహేశ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే... ఉద్యోగులకు డబ్బులు చెల్లించని ప్రభుత్వం

### మునిసిపల్ ఆఫీస్‌కు ఎన్ని సార్లు వచ్చినా ఫలితం శూన్యం

### రాత్రి పగలు తేడా లేకుండా సర్వే ఉద్యోగం చేయించుకున్నారు




**దమ్మాయిగూడ, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మునిసిపల్ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే ఉద్యోగులకు డబ్బులు చెల్లించని ప్రభుత్వం అంటూ రోదిస్తున్న సర్వే ఉద్యోగులు. వివరాల్లోకి వెళితే దమ్మాయిగూడ మునిసిపల్ ఆఫీస్ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే ఉద్యోగులకు డబ్బులు ఇస్తామని మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని సర్వే ఉద్యోగులు తెలిపారు. దమ్మాయిగూడ మునిసిపల్ పరిధిలో 166 మంది సర్వే ఉద్యోగులు చేశామని, మొత్తం వస్తే ఛార్జిలకు డబ్బులు అవుతున్నాయి తప్ప మాకు డబ్బులు మాత్రం రావడం లేదని అన్నారు. మునిసిపల్ ఆఫీస్ కు ప్రతి సారి వచ్చి కమీషనర్ ను డబ్బులు అడుగగా కలెక్టర్ ఆఫీస్ లో సర్వే ఆఫీసర్లకు ఫోన్ చేయడం ఇపుడు ఇస్తాం అప్పుడు ఇస్తాం అని అనడమే తప్ప ఏ ఇతర ఫలితం లేదని సర్వే ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. మాతో సర్వే చేయించిన మునిసిపల్ సిబ్బంది ఫోన్ చేసిన ఎలాంటి ఫలితం లేదని, సర్వే సమయంలో రోజు ఫోన్ చేసి సర్వే చేయించుకున్నారని ఇప్పుడు మాత్రం ఫోన్ లేపడం లేదని సర్వే ఉద్యోగులకు ఆవేదన వ్యక్తం చేశారు. మేము చేసిన సర్వే నివేదిక వచ్చింది, కానీ మాకు డబ్బులు మాత్రం రాలేవని, ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోని త్వరలో డబ్బులు ఇప్పించాలని కోరారు.

### ఆసుపత్రి భవన నిర్మాణానికి...

## నిధులు మంజూరు చేసి స్థలం కేటాయించడం మరచిపోయారు

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ పల్లం పద్మ



**వరంగల్, ఫిబ్రవరి3 (నిఘా న్యూస్):** వరంగల్ తూర్పు నియోజక వర్గం లోని 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి గతంలో స్థానిక డివిజన్‌లో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించడం జరిగింది. హెల్త్ సెంటర్ కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండ సురేఖ సహకారంతో భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. అయినప్పటికీ నిర్మించడానికి స్థలం లేక పోవడంతో స్థానిక డివిజన్‌లో ఉన్న ఓరుగల్లు జిల్లా సహకార సేవా సంఘం నుండి 20గుంటలు భూమిని ఆస్పత్రికి కేటాయించాలని కార్పొరేటర్ పల్లం పద్మ వినతి పత్రం అందజేశారు.

## డిగ్రీ కళాశాలలో... స్ట్రాటజీస్ టు ఎన్ హ్యాన్స్ రీసెర్చ్ ప్రొడక్టివిటీ అంశంపై సదస్సు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తి నందు "స్ట్రాటజీస్ టు ఎన్ హ్యా న్స్ రీసెర్చ్ ప్రొడక్టివిటీ" అనే అంశంపై డాక్టర్ పి. కుమారి నీరజ కన్వీనర్, కో కన్వీనర్స్ వి కె దీన దయాల్, డాక్టర్ టి.మాలతి గేబ్రియల్, టి. శైలజ, డాక్టర్ సి. సాయి వందన ఆధ్వర్యంలో వెబినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. ఈ వెబినార్లో రిసోర్స్ పర్సన్స్ గా డాక్టర్ జి. స్వాతి, లెక్చరర్ ఇన్ జువాలజీ, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, నగరి మరియు డాక్టర్ టి. జీవన్ కుమార్, లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, అనంతపురం వ్యవహరించారు. రీసెర్చ్ పేపర్స్ రాసే విధానం, వాటిని పబ్లిష్ చేసుకునే విధానం గురించి, బుక్స్ పబ్లిష్ చేసుకోవడానికి ఏ సంస్థలు ఆర్థిక సహాయం అందిస్తున్నాయి, ఇ -బుక్స్ ఎలా పబ్లిష్ చేసుకోవాలి, సెమినార్ లు,వర్క్ షాప్‌లు నిర్వహించడానికి, రీసెర్చ్ ప్రాజెక్ట్స్ చేయడానికి ఆర్థిక సహాయం అందించే సంస్థలు ఏమున్నాయి, వాటికి ఎలా అప్లై చేసుకోవాలి, ఫైనాన్షియల్ సపోర్ట్ ఏ విధంగా తెచ్చుకోవాలి వంటి విషయాల గురించి వివరించారు. ఈ వెబినారుకు సుమారు 300 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా ఐదు రాష్ట్రాల నుండి అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొనడం గర్వించదగ్గ విషయం. ఈ వెబినార్ లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి కె దీ నదయాళ్, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి గేబ్రియల్, డాక్టర్ ఎం.ఉషారాణి, సుమతి, జమీల, అనూజ, కుమారి సాహితి, శివ శంకర్ నాయక్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, నరసింహారావు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ఎస్ఎఫ్ఏల వేతనం రూ.35 వేలకు పెంచాలి

### ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించిన సిఐటియు నాయకులు



**అంబర్‌పేట, ఫిబ్రవరి 3(నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్నసానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ల కనీస వేతనం రూ.35 వేలకు పెంచాలని, వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సిఐటియు నగర ఉపాధ్యక్షుడు జి.రాములు, సహాయ కార్యదర్శి సి.మల్లేష్ లా ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి అసిస్టెంట్ కమిషనర్ గీతా రాధిక కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిహెచ్ఎంసి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 900 మంది సానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ లు పనిచేస్తున్నారని తెలిపారు.నగర అభివృద్ధిలో, శుభ్రత లో హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచడంలో వీరి కృషి అమోఘమైనదని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే నగరానికి అనేక అవార్డులు, రివార్డులు వస్తున్నాయంటే శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ ల పాత్ర ఘనంగా ఉందన్నారు. వీరు మున్సిపల్ కార్మికుల తో పని చేయించడం, వారిని టైం కు హాజరు పరచడం, ఎక్కడ చెత్తాచెదారం ఉన్న వారితో వెంటనే క్లీన్ చేయించడం జరుగుతుందని తెలిపారు. కానీ వీరికి వేతనాలలో మాత్రం అన్యాయం జరుగుతుందని, మున్సిపల్ కార్మికులకు వీరికి వేతనాల్లో ఏమాత్రం తేడా లేదని తెలిపారు. ఎస్ఎఫ్ఏలు మానసిక ఒత్తిడితో పని చేస్తున్నారని, కార్మికులు ఫిజికల్ గా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఏలకు అదనంగా పని భారంతో పాటు పెట్రోల్ ఖర్చులు, అలాగే ఫోను డేటా ఖర్చు పెరగడంతో పాటు, అధికారుల వత్తిడితో పని భారం, పని గంటలు పెరుగుతున్నాయన్నారు. వీటికి తోడు ప్రభుత్వ కార్యక్రమాలు, ఎలక్షన్ డ్యూటీలు, బిఎల్ఓ డ్యూటీలు, అదనపు కార్యక్రమాల భారం కూడా పడుతుందని, కానీ వీరికి అదనపు ఖర్చుల నిమిత్తం జిహెచ్ఎంసి నుంచి గాని ప్రభుత్వం నుంచి గాని ఏ మాత్రం కూడా వేతనాలు రావడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి మున్సిపల్ కార్మికులు, సానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 35 వేల రూపాయలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

### వేదాలు ఎన్ని ఉన్నా...

## మానవాళికి ఆయుర్వేదమే మిన్న

### శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మఠం విరూపాక్ష స్వామిజీ



**చింతూరు, ఫిబ్రవరి 3(నిఘా న్యూస్):** వేదాలు ఎన్ని ఉన్నా కానీ మానవాళికి ఆరోగ్య ప్రధాయు ఆయుర్వేదమే అని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ విరూపాక్ష స్వామీజీ సోమవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ను కలుసు కున్న సందర్భంగా అన్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని తదుపరి మంత్రోచ్ఛరణ లిఖిత వస్త్రాన్ని జమాల్ ఖాన్ మెడలో వేశారు. జమాల్ ఖాన్ సేవలను తాను మీడియా మాధ్య మాల ద్వారా చూసి చాలా ఆనందం కలిగిం దని మానవ సేవయే మనిషికి మాధవ సేవ అని నేటి సమాజంలో వ్యక్తిగత స్వార్థంతో మనిషి తన చుట్టూ వలయం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నాడని సాటి మానవుడికి సహాయం చేసే గుణాన్ని కలిగి ఉండటం లేదని ఈ సందర్భంగా అన్నారు. మనిషిని మనిషి ప్రేమించటం దయాగుణం కలిగి ఉండటం, దీనుల పట్ల జాలి కరుణ చూపి ఎంతో కొంత వితరణ చేస్తూ తను భూమిపై జన్మించినందుకు ఒక సార్థకత కలిగి ఉండాలన్నారు. జమాల్ ఖాన్ ప్రజాసేవలో చూశానని ఆయన ఆత్మీయత ప్రేమతో పలకరింపు పేదలకు వెన్ను తట్టి నేనున్నానని ధైర్యం చెప్పే వ్యక్తి జమాల్ ఖాన్ అని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు వృద్ధులకు నిర్వాసితులకు పేదల పెళ్లిళ్లకు పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు అగ్ని ప్రమాద బాధితులకు ఇంటి యజమానులు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ఆసరాగా ప్రత్యక్ష దైవములా వెళ్లి ఆర్థిక సహకారం అందించటం చాలా గొప్ప విషయం అన్నారు. తాను ఆయురా రోగ్యాలతో జీవిస్తూ మరెందరికో తాను సహాయాలు అందించాలని భగవంతుని కోరుతున్నానని తెలిపారు.

### వలిగొండ ఎమ్మార్వో కార్యాలయాన్ని

## తనిఖీ చేసిన కలెక్టర్



**వలిగొండ, ఫిబ్రవరి 3(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ తహసిల్దార్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధరణిపై ఎమ్మార్వోతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయ సిబ్బందితో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. కోర్టు రిజిస్టర్‌ని పరిశీలించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని కుల ధృవీకరణ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి సేవలను మీ సేవ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు.

## ఘనంగా శారదా పీఠం వార్షికోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** విశాఖ శ్రీ శారదా పీఠంలో సోమవారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు వార్షిక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు హోమాలు పూజలు వ్రతాలు, రథోత్సవం నిర్వహించనున్నారు. ఏడవ తేదీ ఉదయం 7:30కు ప్రయాగ్రాజ్ మహాకుంభమేళా త్రివేణి సంగమం నుండి ప్రత్యేకంగా తీసుకుని వచ్చిన పవిత్ర జలంతో శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి అభిషేకం చేయనున్నామని పీఠం ఉత్తరాధికారి స్వాత్మా నరేంద్ర సరస్వతీ స్వామి తెలిపారు.

## చెట్టుకు ఉరేసుకొని మృతి చెందిన శేఖర్



**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ ద్వారకా నగర్ కు చెందిన దేరింగ్ల శేఖర్ చిన్న చెరువు దగ్గర్లో ఓ చెట్టుకు ఉరేసుకొని మృతి చెందిన సంఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్కేసర్ పట్టణ కేంద్రంలోని ద్వారకా నగర్ కు చెందిన దేరింగ్ల శేఖర్ మద్యం తాగి తరచుగా భార్యతో, కుటుంబ సభ్యులతో గొడవ పడుతూ భార్యాభర్తలు వేరువేరుగా ఉంటున్నారని, ఫిబ్రవరి 1న ఇంట్లో తండ్రితో అన్నదమ్ములతో తాగిన మైకంలో గొడవపడి అదే రోజు రాత్రి ఘట్కేసర్ లోని చిన్న చెరువు దగ్గర్లో గల కానుగు జట్టుకు తాడుతో ఉరివేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు వారు వివరించారు. అదే రోజు కుటుంబ సభ్యులు వెతుకుతుండగా ఎక్కడ దొరకపోవడంతో ఆదివారం రాత్రి చెట్టుకు వేలాడుతుండగా కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. విషయము తెలుసుకున్న భార్య ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com